www.suryaa.com

సూర్య

18వ వసంతంలోకి...

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

శనివారం 8, మార్చి 2025 8 పేజీలు



## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

**మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)- మండలపరిధిలో పాత పాల్వంచ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మధ్యాహ్న భోజన మెనూను పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులతో భోజనం చేస్తూ కలెక్టర్ వారితో మమేకమై వారి బాగోగులను, భోజనం పై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.

2లో



# మహిళా 'మణుల' దినోత్సవం

యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవత అని ఆర్యోక్తి. దీనికి అర్థం ఎక్కడ స్త్రీలు పూజలందుకుంటారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అని... కాని దేవతగా కొలవాల్సిన స్త్రీ మూర్తిపై అత్యాచార సంస్కృతి నేటి పరిస్థితుల్లో ఆందోళన కలిగిస్తోంది. సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలం.

మహిళల స్థితిగతులు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదు. ఏ పక్షి అయినా ఒక రెక్కతో ఎగరలేదు' అన్న స్వామి వివేకానంద మాటలు మరోసారి స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అన్నీ మారుతున్నాయి మహిళల పట్ల మన ఆలోచనా ధోరణి తప్ప. ఇదే నినాదంతో ఐక్యరాజ్య సమితి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకను ఏటా నిర్వహిస్తోంది. సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో, స్వశక్తితో తమ ఆర్థిక అవసరాలను తామే తీర్చుకోగలిగే నిరంతర జీవనాధార అవకాశాలు తామే స్వయంగా నిర్మించుకోగలిగే ఉన్నత స్థితికి చేరుకుని స్త్రీ శక్తి ఏంటో ప్రపంచానికి తెలియజెప్పుతూనే ఉన్నారు.

2లో

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య(మేజర్ న్యూస్)



## ప్రభుత్వ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలి

- పంటలు ఎండిపోకుండా ప్రణాళికాబద్ధంగా సాగునీటి సరఫరా చేయాలి
- నీటిపారుదల శాఖకు సంబంధించి మంజూరైన పనులను గ్రౌండ్ చేయాలి
- రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి
- మదనపల్లి మార్కెట్ రోడ్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి
- ప్రత్యేక కార్యాచరణతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించాలి
- కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించిన మంత్రి పొంగులేటి

2వ పేజీలో...

సూర్య బ్యూరో /కూసుమంచి మేజర్ న్యూస్, మార్చి-07: ప్రభుత్వ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి సాగు, త్రాగునీటి సరఫరా, మున్నేరు రిటైనింగు వాల్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రోడ్డు మరమ్మతు, అభివృద్ధి తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రైతులు వేసిన పంటలో ఒక్క ఎకరం కూడా ఎండి పోవద్దని, పంట పొలాలకు అవసరమైన నీరు ప్రణాళికాబద్ధంగా రైతులకు అందించాలని అన్నారు.

- అసాధారణం ఆమె జీవితం
- కష్టాలు కన్నీళ్లే ఆమె నేస్తాలు
- అన్నీ తానే కుటుంబానికి అండగా





## నవ యుగపు నారి "నాగేంద్ర"

వైరా(తల్లాడ సూర్య మేజర్ న్యూస్) : ఒకప్పుడు కష్టానికి కేరాఫ్ అడ్రస్ ఆమె కుటుంబం. రెక్కాడితే గాని డొక్కాడని ఆ రోజుల్లో తన కష్టాన్నే నమ్ముకుని కుటుంబానికి అండగా నిలిచింది. ఎక్కడా అధైర్య పడకుండా, అనుక్షణం కష్టాలను ఎదుర్కొని తన జీవితాన్ని సైతం కుటుంబ సభ్యుల బాగోగులకు పణంగా పెట్టి, తోబుట్టువు లకు అమ్మగా మారి తన కుటుంబానికే ఆసరాగా నిలిచి,ఆడది అబల కాదు సభల అని నిరూపించి ఈరోజు తన కుటుంబ సభ్యులను సమాజంలో గౌరవప్రదమైన స్థాయిలో నిలబెట్టిన వెంగళ నాగేంద్ర జీవితంపై అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా"నేటి దినపత్రిక సూర్య" ప్రత్యేక కథనం.

2లో





జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మంత్రి తుమ్మల, ఎంపీ రామ సహాయం,మల్లు నందిని

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

మొదటి పేజీ తరువాయి




విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ ఆహార నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ఆహారాన్ని వదిలివేయరాదని, చక్కని ఆరోగ్యానికి ఆహారం సహకరిస్తుందని ఆయన చెప్పారు. పౌష్టిక ఆహారం పట్ల అవగాహన పెంచుకోవాలని, పౌష్టికాహారాన్ని ముఖ్యంగా బాలికలు విధిగా తీసుకోవాలని కలెక్టర్ బోధించారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని కోరారు. ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను బాగా గ్రహించాలని అందుకు ఏకాగ్రత అవసరమని కలెక్టర్ అన్నారు. పాఠ్యాంశాలలో సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలన్నారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ వంట వండే పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాత్రలను ప్రతిరోజూ శుభ్రం చేయాలని సూచించారు. మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని తెలిపారు.చిన్నారులకు అందించే భోజనం నాణ్యత విషయంలో రాజీపడేది లేదని స్పష్టం చేశారు. పాఠశాలకు మంజూరైన స్పోర్ట్స్ మెటీరియల్ కిట్లను ఆయన పరిశీలించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా కోఆర్డినేటర్ సైదులు, సతీష్ కుమార్, ఎంఈఓ రామ్మూర్తి, ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా'మణుల' దినోత్సవం

మొదటి పేజీ తరువాయి

విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నారు. మానవ వనరుల సంపూర్ణ వినియోగంలో వీరి పాత్ర కూడా కీలకం.రంగం ఏదైనా ఉన్నత శిఖరాలను చేరుకుని పురుష శక్తికీ తామేమీ తీసిపోమని చాటిచెపుతోంది స్త్రీ శక్తి. తాము ఇంటికే పరిమితం కాదంటూ పురుషులకు ధీటుగా విజయాలు సాధిస్తున్నారు. 'కార్యేషు దాసీ.. కరణేషు మంత్రీ.. భోజ్యేషు మాతా.. శయనేషు రంభా' అని కవి చెప్పినట్లుగా ప్రతి మగాడి విజయంలో స్త్రీ పాత్ర లేనిదే అతడికి మనుగడే లేదు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పండుగ మన దేశంలోని మహిళలకు కాస్తంత చేదు గుళికలనే మింగించింది. ఎక్కడ చూసినా స్త్రీ శక్తి వంచనకు గురి అవుతూనే ఉంది. సభ్య సమాజ చైతన్యాన్ని, సామాజిక బాధ్యతలను సవాలు చేస్తూ సాగిపోతున్న స్త్రీలపై దారుణ అఘాయిత్యాలకు అంతులేకుండా పోతోంది. వీటిని నియంత్రించేందుకు ఎంతటి కఠిన చట్టాలను తీసుకువచ్చినా నిర్వీర్యమైపోతున్నాయి. ఇందుకు కారణాలేమిటో గుర్తించాలి. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, అవరోధాలను అధిగమిస్తూ అడుగు ముందుకేయాలి. మన దేశంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారు. మహిళా హక్కుల కోసం పోరాడిన సావిత్రిబాయి పూలే,దుర్గాబాయి దేశ్‌ముఖ్ వంటి మహిళామణుల స్ఫూర్తిని స్మరించుకుంటారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తారు. 1908వ సంవత్సరంలో మహిళా దినోత్సవానికి పునాది పడింది.. అమెరికాలోని న్యూయార్క్ పట్టణంలో మహిళా కార్మికులు తమ హక్కుల కోసం తొలిసారి గళమెత్తి పోరాటం చేశారు. వారి పోరాటాన్ని గుర్తించిన జర్మన్ మహిళా ఉద్యమ నాయకురాలు క్లారా జెట్కిన్ 1910 సంవత్సరంలో ఈ మహిళా దినోత్సవం చేయాలని ప్రతిపాదించారు. 1911 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుతున్నారు. ఇక 1975లో మార్చి 8వ తేదీ నుంచి ఐక్యరాజ్యసమితి అధికారికంగా ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరపాలని ప్రతిపాదించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మనం ముఖ్యంగా ఐదు లక్ష్యాల వైపు అడుగులు వేయాల్సి ఉంటుంది. అందులో మొదటిది లింగ వివక్ష లేని సమాజం వైపు అడుగు వేయడం. రెండవది మహిళలకు సమాన విద్య ఉద్యోగ అవకాశాలు కల్పించడం, మూడవది మహిళలకు భద్రత ఆరోగ్య సంరక్షణను పెంపొందించడం. అలాగే మహిళా సాధికారత స్వతంత్ర నిర్ణయాలను ప్రోత్సహించే దిశగా వాతావరణాన్ని పెంపొందించడం, దీంతో పాటు రాజకీయాలు ఉద్యోగాలు వ్యాపారాల్లో మహిళలకు సరైన వాటా అందించడమే లక్ష్యంగా ఈ మహిళా దినోత్సవం ఉద్దేశ్యాల్లో ప్రధానంగా ఉండాల్సిన అవసరం ఉంది. అయినప్పటికీ నేటి సమాజంలో ఇప్పటికీ మహిళల పట్ల అసమానతలు అణచివేత కొనసాగుతూనే ఉంది. మహిళలు అన్ని రంగాల్లోకి ముందుకు రావాలంటే విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయాల్లో సరైన భాగస్వామ్యం అనేది తప్పనిసరి. సమాజంలో ఒక మహిళను బలపరిస్తే ఆమె ఒక కుటుంబాన్ని బలపరుస్తుంది.. ఒక కుటుంబం బలంగా ఉంటే సమాజం అభివృద్ధి చెందుతుంది.. అనే నినాదంతో మనందరం ముందుకు వెళ్ళినప్పుడే ఈ సమాజంతో ఆనందంగా ముందుకు వెళుతుంది. నేడు ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళామణులకు శుభాకాంక్షలు.

## నవ యుగపు నారి "నాగేంద్ర"

మొదటి పేజీ తరువాయి



ఖమ్మం జిల్లా వైరా మండలం లోని పుణ్య పురం అనే గ్రామంలో వెంగళ రావులు, జానకమ్మ దంపతులకు ఏడుగురు సంతానం. అందులోనూ ఆరుగురు ఆడవాళ్లు ఒక మగ పిల్లవాడు. అసలుకే అధిక సంతానం. రెక్కాడితే గాని డొక్కాడని రోజులు.సరైన నివాస గృహం కూడా లేదు.కుటుంబ పోషనే భారంగా మారిన అటువంటి రోజుల్లో నాలుగవ సంతానంగా పుట్టిన నాగేంద్ర చిన్ననాటి నుండే రైతుల కుటుంబాల్లో కూలి పనులు చేసుకుంటూ కుటుంబ భారాన్ని తన భుజాన వేసుకుంది.తానేమి తక్కువ కాదని మగవారితో సమానంగా వ్యవసాయ పనులు మొత్తం చేస్తుంది.తన కష్టంతో తన తోడబుట్టిన అక్కాచెల్లెళ్లకు పెళ్లిళ్లు చేయడమే కాకుండా తమ్ముడు అయిన వెంగల లాలయ్య ను ఉన్నత చదువులు చదివించింది.ఎంటెక్ పూర్తి చేసిన వెంగళ లాలయ్య నేడు రాజీవ్ గాంధీ విమానాశ్రయంలో ఐటి మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నాడు.సుమారు నాలుగు పదుల వయసుకు చేరిన పెళ్లి చేసుకోకుండా కుటుంబ సభ్యుల కష్టసుఖాలలో అండగా ఉంటూ గ్రామంలో పక్కా గృహాన్ని నిర్మించుకుంది.మగవారికి దీటుగా వ్యవసాయ పనులైన ట్రాక్టర్ తోలడం,మందు చల్లడం,పురుగు మందులు స్ప్రే చేయడం లాంటి ప్రతి ఒక పనిని సరి సమానంగా చేస్తుంది.పైసానే పరమాత్మ అంటూ కన్న తల్లిదండ్రులకు కూడా కూడు పెట్టని ఈ రోజుల్లో తన తోబుట్టువుల కోసం చెమట చుక్కలు చిందిస్తూ కుటుంబ సభ్యుల కష్టసుఖాలే తన సుఖదుఃఖాలుగా భావించి ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్న వెంగళ నాగేంద్ర జీవితం నేటి నవయుగపు నారీమణులకు ఎందరికో ఆదర్శప్రాయం.కష్టాలు,కన్నీళ్లే తన నేస్తాలుగా భావించి అన్నీ తానే తన కుటుంబానికి అండగా నిలిచిన వెంగళ నాగేంద్రకు "నేటి దినపత్రిక సూర్య" తరపున అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

## ప్రభుత్వ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలి

మొదటి పేజీ తరువాయి

నాగార్జున సాగర్, పాలేరు రిజర్వాయర్లలో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని మంత్రి ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, నీరు వృధా కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా పకడ్బందీగా పర్యవేక్షించాలని అన్నారు. సాగునీరు విడుదల షెడ్యూల్ రైతులకు సమాచారం అందించాలని అన్నారు. భక్త రామదాసు, సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి పాలేరు నియోజకవర్గంలో భూసేకరణ పెండింగ్ బిల్లుల సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో మంజూరైన చెక్ డ్యాంలకు ప్రతిపాదనలు తయారు చేసి యూ.టి. ల నిర్మాణానికి టెండర్లు పిలవాలని మంత్రి ఆదేశించారు. నీటిపారుదల శాఖకు సంబంధించి పనులు గ్రౌండింగ్ అయ్యేలా కార్యాచరణ చేపట్టాలని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి 176 ఎకరాల భూమి సేకరించాల్సి ఉందని, భూములు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూమిని ఇచ్చి, భూసేకరణ చేసేలా అధికారులు రైతులతో చర్చలు జరపాలని అన్నారు. భూనిర్వాసితులకు అభివృద్ధి చేసిన భూములు ప్రత్యామ్నాయంగా అందించి త్వరగా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూమి సేకరణ చేయాలని మంత్రి సూచించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి పనుల పురోగతిపై రోజువారి నివేదిక అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రిటైనింగ్ నిర్మాణ పురోగతిని ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎప్పటికప్పుడు నిర్మాణ అప్డేట్స్ తనకు అందజేయాలని మంత్రి అన్నారు. మున్నేరు నదికి నిర్మించాల్సిన 17 కిలోమీటర్ల రిటైనింగ్ వాల్ లో 7 కిలోమీటర్ల మేర ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, ప్రస్తుతం ఇక్కడ పనులు లక్ష్యాల మేరకు వేగంగా జరిగేలా చూడాలని మంత్రి ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి త్రాగునీటి సరఫరా ఇబ్బందులను పరిశీలించి క్షేత్ర వాస్తవిక నివేదిక అందించాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో ఒక్క గ్రామంలో కూడా త్రాగునీటి ఇబ్బంది ఉందని వార్త రావద్దని, మిషన్ భగీరథ ద్వారా లేదా స్థానిక వనరుల ద్వారా త్రాగునీటి సరఫరా పటిష్టంగా అందేలా కార్యాచరణ అమలు చేయాలని మంత్రి అన్నారు. మద్దులపల్లి మార్కెట్ రోడ్డు అభివృద్ధి కోసం అవసరమైన భూసేకరణ త్వరగా పూర్తిచేసి రోడ్లు భవనాల శాఖ అధికారులకు సదరు భూమి అప్పగించాలని మంత్రి తెలిపారు. రోడ్ల నిర్మాణంలో ఎక్కడైనా పేదలు ఇండ్లు కోల్పోతే వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మంజూరు చేయాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ పరిధిలో వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్ల శాశ్వత మరమ్మత్తులు టెండర్లు చేపట్టి పనులు ప్రారంభించాలని అన్నారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించేలా కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించలేని పేదలు ఎవరైనా ఉంటే వారికి చేయూత నిచ్చి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, వివిధ శాఖల ఇఇ లు యుగంధర్, అనన్య, పుష్పలత, వాణిశ్రీ, డిఇ లు, ఏఇలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న దాడులకు, హత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుదాం






ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కెచ్చల కల్పన

**భద్రాచలం ఐటిడిఏ సూర్య (మేజర్ న్యూస్)** – సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలపై దాడులు పరువు హత్యలు హత్యాచారాలు జరగడం దారుణమైన విషయమని వీటిని ప్రగతిశీల శక్తులు ఖండించాలని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని. శుక్రవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయంలో శ్రీమతి మునిగల మహేశ్వరి అధ్యక్షత నా మహిళా సమావేశం జరిగింది మహిళా రక్షణ కోసం ఎన్నో చట్టాలు ఉన్న మహిళల్ని కాపాడలేకపోతున్నాయని రాజ్యాంగం కూడా కాపాడ లేకపోతుందని కల్పన ఆవేదన వ్యక్తం చేశారు.బీజేపీ నరేంద్ర మోడీ నాయకత్వంలో మోడీ ప్రభుత్వం మహిళల ఎడల మరింత దారుణమైన పరిస్థితి లో నికి నెట్ట వెయ్యాలని, ప్రయత్నం చేస్తున్నదని ప్రస్తుతం రాజ్యాంగ స్థానంలో సనత ధర్మ సూత్రాలు ప్రవేశపెట్టాలని ప్రయత్నిస్తుందని ఇట్టి ప్రయత్నాలను ప్రగతిశీల శక్తులు అడ్డుకోవాలని స్త్రీలు స్వేచ్ఛ స్వతంత్ర సమానత్వం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కె రంగారెడ్డి, పి ఓ డబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి సరోజిని, శారద, కుమారి , శాంతమ్మ , కృష్ణవేణి , చినతల్లి, దాసరి సాయన్న, మునిగల శివ , పాలెం చుక్కయ్య. తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి పాఠశాలకు స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డ్



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** అత్యున్నత విద్య ప్రమాణాలతో నిర్దిష్టమైన ప్రణాళికలతోవిద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దడంలో మార్గ నిర్దేశకులుగా సుశిక్షితులైన అధ్యాపక బృందంతో రాణించినందుకుగాను ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఎంపికలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇండియన్ బ్రిలియంట్ అవార్డ్ (ఐబిఓ) వారు 2024-25 విద్యా సంవత్సరానికి గాను స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డ్ తో త్రివేణి పాఠశాలను సముచితంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ సైకాలజిస్ట్ బి.వి.సత్యనగేష్, విశిష్ట అతిథిగా తెలుగు సినిమా ప్రముఖులు ఘర్షణ శ్రీనివాస్ చేతుల మీదుగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ సింగ్ కి బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డా.జి. వీరేంద్ర చౌదరి, జి.జగదీష్, సి.ఆర్.ఓ. కె. మురలీకృష్ణ, ప్రిన్సిపల్స్ శ్రీనివాస్ సింగ్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# జిపి కార్మికులకు వేసవిలో ఒంటిపూట పనులు కేటాయించాలి

### సిఐటియు డిమాండ్




**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** గ్రామ పంచాయితీ కార్మికులకు రాష్ట్ర బడ్జెట్లో చోటు కల్పించాలని, వేసవి ఎండలు మండు తున్న నేపథ్యం లో వొంటి పూట పనులు చేపటట్టే లా చర్యలు తీసుకోవాలని సీఐటీయూ డిమాండ్ చేసింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే కొత్త బడ్జెట్లో గ్రామపంచాయితీ కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ను రూపొందించాలని, ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున కార్మికులకు ఒక్క పూట మాత్రమే పనులు చేపట్టాలని కోరుతూ శు క్రవారం ఇల్లందు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో ధన్ సింగ్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబీ మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ గ్రామ పంచాయతీ యూనియన్ మండల నేత బోయిన పద్మ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




**ఇల్లందు, సూర్య( మేజర్న్యూస్)-** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్యవైశ్య సత్రంలో మొట్టమొదటి సారిగా మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా రైతు, వైద్యులు, ఉపాధ్యాయులు, ఇతర ప్రముఖులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆట, పాటలతో సరదాగా గడిపారు.ఈ కార్యక్రమంలో మహిళా విభాగ సభ్యులు పుల్లూరు జ్యోతి, యెలుగూరి జయశ్రీ, అర్వపల్లి విజయలక్ష్మి, కందే సావిత్రి, పొద్దుటూరు మణి, కటకం అలేఖ్య, బోనగిరి కల్పన, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు ప్రొద్దుటూరు నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు అర్వపల్లి రాధాకృష్ణ, వాసవి క్లబ్ అధ్యక్షులు బోనగిరి రవి కిరణ్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి, కోశాధికారి కటకం సత్యేంద్ర కుమార్, తీర్థాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పేటలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)-** నేడు మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 33/11కెవి వినాయకపురం సబ్స్టేషన్ ఫీడర్లో మరమ్మత్తుల నేపథ్యంలో వినాయకపురం, నారాయణపురం, గంగారం సబ్ స్టేషన్ల పరిధిలో ఉన్న గ్రామాలకు ఉదయం 8 గంటల నుండి 12గంటల వరకూ విద్యుత్ అంతరాయం కలుగుతుందన్నారు. అదే విధంగా అశ్వారావుపేట 33/11కెవి సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా అశ్వారావుపేట పరిధిలో ఉదయం 8.30 నుండి 11గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కావున వినియోగదారులు గమనించి సహకరించగలరని కోరారు.

# రాయల సుభాష్ చంద్రబోస్( రవన్న)9వ వర్ధంతి సభను జయప్రదం చేయండి

### కొక్కు సారంగపాణి



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్న్యూస్) -** ఈనెల 11వ తేదీన ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి, ప్రతిఘటన పోరాట రథసారథి అమరుడు రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న)9వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం ఇల్లెందు సిహెచ్పి బస్తీలో పోస్టర్లను ఆవిష్కరించి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,రాష్ట్ర నాయకులు తోడేటి నాగేశ్వరరావు, ఎండి.రాసుద్దిన్ మాట్లాడుతూ చార్ మజుందార్ రాజకీయాలతో ప్రభావితమైన తాను డిగ్రీ 3వ సంవత్సరం చదువుని వదిలేసి అజ్ఞాత జీవితం చేపట్టాడని అన్నారు. రవన్న అప్పటినుండి 2016 మార్చి 9న తుది శ్వాస వదిలే వరకు 47సంవత్సరాలు కఠోర రహస్య జీవితాన్ని గడిపాడన్నారు. అతివాద, మితవాదానికి వ్యతిరేకంగా రవన్న పోరాడారన్నారు.అలాంటి వారి గొప్ప ఆశయాలను కొనసాగించే వరకు మనమంతా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ అధ్యక్షులు డి. మోహన్ రావు నాయకులు కొండపల్లి శ్రీనివాస్, ఆదేర్ల అంజయ్య, బాలు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రజల వెన్నంటివుండేది కమ్యూనిస్టు పార్టీనే





### గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి జరుగుతోంది

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

### రేగళ్ల, పెద్దతండా గ్రామాలనుంచి సిపిఐలో చేరిన 50 కుటుంబాలు

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని రేగళ్ల, పెద్దతండా గ్రామాలకు చెందిన యాభై కుటుంబాలవారు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో సీపీలో చేరారు. వీరికి ఎర్ర కండువా కప్పి పార్టీలోని ఆహ్వానించిన అనంతరం ప్రాధమిక సభ్యత్వాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మారుమూల ఏజెన్సీ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులకు, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికె వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో అంతర్గ రోడ్లు, గ్రామీణ ప్రధాన రహదారులు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించారని, పెండింగులో వున్నపనులకు త్వరలో మంజూరి లభిస్తుందని తెలిపారు. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు ప్రారంభించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారని తెలిపారు. కొత్తగూడెం జిల్లాలోని గిరిజనులకు అండగా ఉండి వారిపక్షాన అనేక పోరాటాలు నిర్వహించింది కమ్యూనిస్టు పార్టీనేనని, గిరిజనుల సాగులో ప్రతి ఎకరాకు హక్కులు కల్పించడమే లక్ష్యంగా పోరాడి హక్కును సాధించి పెట్టామన్నారు. ఇండ్లు లేని పేదలకు పక్కాగృహాలు, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేప పథకాలు అందేవరకు కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మండల నాయకులు దీటి లక్ష్మి పతి, కంటెం శ్రీనివాస్, మిర్యాల రాము, ఎర్రయ్య, దేవరగట్ల రాంబాబు, మాడెం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ఆహుతికి అడవిలో మంటలు





### హుటా హుటిన బయలుదేరిన ఎఫ్.డి. ఓ

### ఘటన స్థలానికి భారీగా చేరుకున్న రేంజ్ సిబ్బంది

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** అశ్వాపురం రేంజ్ తుమ్మల చెరువు బీట్ పరిధిలో గుట్టపై గురువారం రాత్రి మంటలు చెలరేగడంతో సమాచారం తెలుసుకున్న మణుగూరు ఫారెస్ట్ సబ్ డివిజనల్ అధికారి ఎండి సై హద్ ముక్సుద్ రేంజ్ సిబ్బంది తక్షణమే ఫైర్ పాయింట్కి హాజరు కావాలని ఆదేశాలు ఇవ్వడంతో. హుటాహుటిన అశ్వాపురం, గొంది గూడెం, సారపాక, డిఆర్ఓలు, ఎఫ్ ఎస్ ఓ లు, ఎఫ్ బి ఓ లు, బేస్ క్యాంప్, వాచర్స్, ఆ ప్రాంతానికి చేరుకొని రాత్రి 8 గంటల నుండి 11 గంటల వరకు బ్లోయర్స్ ఉపయోగించి మంటలను అదుపు చేశారు.

### వేసవికాలంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి - ఎఫ్ డిఓ

వేసవికాలంలో, ఆకతాయిలు, పశువుల కాపర్లు, పొగ త్రాగే అలవాటు ఉన్నవారు సహజంగా అడవిలో పడేయడం వల్ల ఈ కాలం లో ఆకురాలడంతో అడవిలో మంటలు చెలరేగుతాయని దాని ద్వారా భారీ నష్టంతో పాటు, సమీప ప్రాంతాల్లోకి మంటలు రావడం ప్రమాదాలకు గురు అవుతాయని ఆయన అన్నారు. ఫారెస్ట్ సిబ్బంది వేసవికాలంలో అప్రమత్తంగా ఉండాలని, సిబ్బంది ఎప్పటికప్పుడు రాత్రి వేళల్లో పర్యవేక్షణ చేసి ఫైర్ పాయింట్స్ గుర్తించి వాటిని ఆర్పటానికిప్రయత్నించాలని ఆయన సూచించారు.

### సిబ్బంది అభినందించిన డివిజనల్ ఫారెస్ట్ అధికారి

గుట్టపై మంటలు చెలరేగుతున్నాయి అధికారుల అప్రమత్తంగా ఉండాలని సోషల్ మీడియాలో వచ్చిన వార్తకు మణుగూరు సబ్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి ఎండి సైహద్ ముక్సుద్ సిబ్బంది అలర్ట్ కావాలని సమాచారం అందించడంతో, రేంజ్ పరిధిలో ఉన్నటువంటి డిప్యూటీ రేంజ్, సెక్షన్ ఆఫీసర్స్, ఎఫ్ బి ఓ లు, మహిళా సిబ్బంది, ఘటనా స్థలానికి చేరుకొని రాత్రి సమయంలో రహదారులు లేని ప్రాంతంలో వారు మంటలని అదుపు చేయడంలో వారి కృషిని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్స్, ధనలక్ష్మి, గొందుగూడెం, వెంకట్రావు, సారపాక సుజాత, సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్స్, బాబురావు, భీమ్ చంద్ర నాయక్, రమేష్, సురేష్, బాబు, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్పై అత్యాచారం చేసిన దుండగుడిని కఠినంగా శిక్షించాలి

### ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### సిఐటియు డిమాండ్




**ఇల్లందుటౌన్,సూర్య (మేజర్న్యూస్) -** జగిత్యాల జిల్లాలో ఫిబ్రవరి 27న వడ్డేలింగాపూర్కు చెందిన ఆశా వర్కర్ దుబ్బ రాజన్న జాతర సందర్భంగా విధులు నిర్వహించుకొని ఇంటికి వెళ్తున్న సందర్భంలో ఓ వ్యక్తి ఆమెను బెదిరించి లైంగికదాడికి పాల్పడ్డాడని, ఇట్టి విషయమై ఆశా వర్కర్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన నిందితున్ని అరెస్టు చేయకపోవడంతో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త నిరసనలకు సంఘం పిలుపునిచ్చింది.ఈ సందర్భంగా ఇల్లందు పెట్రోల్ బంక్ సెంటర్లో శుక్రవారంఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్లే కార్డులు ప్రదర్శించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆశా వర్కర్ పై అత్యాచారం చేసిన నిందితుని కఠినంగా శిక్షించాలని ఆశ వర్కర్ కు నష్టపరిహారం రూ 10 లక్షలు చెల్లించాలని వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు అబ్దుల్ నబీ ఆశ యూనియన్ జిల్లా నేత గందసిరి ఉమా దేవి తాళ్లూరి కృష్ణ లు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నజీమా, అరుణ, పద్మ,రామ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

**దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి**

**ఫామ్ పాండ్స్ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలి**

**టెలికాన్ఫిరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)–** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు అర్హులు మాత్రమే మంజూరు అవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన, పెండింగ్ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, ధరణి దరఖాస్తులపై సంబంధిత అధికారులతో టెలికాన్ఫిరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు పరిశీలనకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే ఎంపిక చేయాలని ఆదేశించారు. ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు సమన్వయంతో పనిచేసే దరఖాస్తులు పరిశీలన చేపట్టాలన్నారు. ఎల్ వన్, ఎల్ టు,ఎల్ త్రీ లిస్టులను తయారు చేయాలని ఆదేశించారు. నివేదికలు ఆమోదం పొందిన వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఎల్ వన్ లో అర్హత లేని వారిని పరిశీలించి తొలగించాలని, తొలగించడానికి గల కారణాలను నమోదు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కు అర్హత కలిగి ఉండి ఎల్ వన్ జాబితాలో పేరు రాని అర్హుల పేర్లను కూడా నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా ఎల్ టు, ఎల్ త్రీ లో పేర్లు పొందుపరచడానికి గల కారణాలను కూడా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలో తండ్రికి పేరు వచ్చి పెళ్లి అయిన కొడుకు దరఖాస్తు చేసిన అర్హత ఉండి జాబితాలో రానటువంటి దరఖాస్తులను కూడా పరిగణలోనికి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తండ్రి పక్క గృహంలో నివసిస్తూ వివాహం అయిన కొడుకు ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్నట్లయితే వారు అర్హత కలిగి ఉంటే అటువంటి వాటిని కూడా పరిగణలోనికి తీసుకోవాలని సూచించారు. ఎల్ వన్ అంటే శాశ్వత ఎలిజిబిలిటీ లిస్ట్ అని అయినా స్పష్టం చేశారు. ఎంపీడీవోలు పూర్తి బాధ్యతగా వ్యవహరించి అర్హత లేని వారికి ఎట్టి పరిస్థితుల్లో జాబితాలో రాకుండా చూడాలని ఆదేశించారు.జల్ సంచేయ్ జన్ భగీదారి అమలులో భాగంగా జిల్లాలో 2024 ఏప్రిల్ నుండి చేపట్టిన ఇంకుడు గుంతలు నిర్మాణాలు, ఫామ్ పాండ్స్ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో క్యాచ్ ది రైన్ ను మరింత వేగవంతం చేయడానికి ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు, గ్రామాల్లో ఫామ్ పాండ్స్ లను తవ్వటానికి గల ఆవశ్యకతను ప్రజలకు తెలిసేలా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం భూముల క్రమబద్ధీకరణకు మార్చి 31 వరకు భూముల క్రమబద్ధీకరణకు కల్పిస్తున్న 25% రాయితీని అందరూ సద్వినియోగపరుచుకునే ఇలా అవగాహన చేపట్టాలని, పెండింగ్ ఎల్లారెస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ధరణిలో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# మనుగడకై మహిళలు తెగించి పోరాడాలి

**ఐద్వా మండల కార్యదర్శి ఆలేటి సంధ్య పిలుపు**




**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** నేటి సమాజంలో మహిళల పై జరుగుతున్న అఘాయిత్యాలు, అకృత్యాలు, లైంగిక దాడులకు వ్యతిరేకంగా మహిళ తెగించి పోరాడాలని ప్రతి మహిళ స్వతంత్రంగా ఒక సైనికురాలిగా ఎదగా లని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా ) ఇల్లందు మండల కార్యదర్శి ఆలేటి సంధ్య పిలుపునిచ్చారు.ఇల్లందు మండలం దేవులపల్లి యాకయ్య నగర్ లో శుక్రవారం ఐద్వా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జరిగిన సభలో మహిళలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. సమాన వేతనం, లైంగిక వివక్షత, మహిళ హక్కులు, పురుషులతో కలిపి సమాన హక్కులు, కోసం ప్రపంచ వ్యాప్తంగా జరిగిన శ్రామిక మహిళ జరిపిన పోరాటాల ద్వారా ఈ మహిళ దినోత్సవం ఏర్పడిందని, ఆ నాటి నుండి ప్రతి సంవత్సరం ప్రపంచ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటు న్నామన్నారు. మనువాదం తో మళ్ళీ తిరిగి ఈ సమాజాన్ని వెనక్కి తీసుకెళ్లి భూస్వామ్య సమాజంలో మహిళల పై జరిగిన అఘాయిత్యాలు మళ్ళీ పునరావృతం అయ్యే లాగా మళ్ళీ చదువుకు దూరంగా, పితృ స్వామ్య సమాజంలోకి మార్చే విధంగా ఆర్ ఎస్ ఎస్, బీజేపీ మనువాదన్ని ముందుకు తీసుకు వస్తుందన్నారు. హర్యానా లో జై శ్రీరామ్ అనకపోతే మహిళ పై అత్యాచారం జరిపిన వారిపై ఎటువంటి చర్యలు కూడ తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మన రాష్ట్రంలో జగిత్యాల ఆశ వర్కర్ పై లైంగిక దాడి జరిపిన నిందుతిపై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి అరెస్ట్ చేయాలనీ డిమాండ్ చేశారు.మహిళ పోరాట స్ఫూర్తిని అలవరుచుకొని సమాజాన్ని అధ్యయనం చేయాలనీ శాస్త్రియ అవగాహన తో మెలగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకలు మహిళ అభివృద్ధి కి ఏమేరా ఉపయోగ పడుతున్నాయో పరిశీలన చేయాలన్నారు.ఈ సభలో ఐద్వా మండల అధ్యక్షురాలు మునిగంటి లక్ష్మి, తాళ్లూరి పద్మ, కదారి వెంకటమ్మ, సంతోష, వసంత, సుజాత, నీలరాణి, తోలేం కుమారి, భవాని, పద్మ, రాంబాయి, జ్యోతి, కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులు బస చేసే ప్రదేశాలలో నీటి సమస్య రాకుండా చూడాలి





ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**భద్రాచలంఐటిడిఏ, సూర్య(మేజర్ న్యూస్) –** శ్రీ సీతారామచంద్ర స్వామి తిరుకల్యాణం పట్టాభిషేకం పర్వదినానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ముఖ్య కూడళ్లలో భక్తులు అధికంగా బస చేసే ప్రదేశాలలో టెంపరరీ, శాశ్వతంగా నిర్మాణం చేపట్టే టాయిలెట్ల పనులు వేగవంతం చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం భద్రాచలంలోని కాపా రామలక్ష్మి, బస్టాండ్, జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్, పార్క్ పక్కన ఉన్న తాత్కాలికంగా, శాశ్వతంగా నిర్మిస్తున్న మరుగుదొడ్ల పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు బస చేసే ప్రదేశాలలో నీటి సమస్య రాకుండా టాయిలెట్లు నిర్మించాలని అలాగే స్నానాలు గదులు కూడా అందుబాటులో ఉండాలన్నారు. గ్రామపంచాయతీ ద్వారా నిర్మాణం చేపడుతున్న సులభ కాంప్లెక్సు, తాత్కాలిక మరుగుదొడ్ల పనులు అధిక సిబ్బందిని నియమించి ఈ నెల 25వ తారీకు వరకు పూర్తి కావాలని అన్నారు.అంతకుముందు ఏఎంసీ కాలనీ, మానుబోతుల చెరువు దగ్గర ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి అక్కడ నివసిస్తున్న కుటుంబాలతో వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. మంచినీటి సమస్య విద్యుత్ సమస్య చాలా తీవ్రంగా ఉందని నివసిస్తున్న కుటుంబ సభ్యులు పీవో దృష్టికి తీసుకురాగా మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సౌకర్యం కల్పించడానికి దానికి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని మిషన్ భగీరథ ఏఈఈకి ఆదేశించారు. అలాగే విద్యుత్ సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తామని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల చుట్టూ ఉన్న పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని త్వరలో నిర్మాణం పూర్తయిన డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. అనంతరం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో నిర్మాణం జరుగుతున్న డైనింగ్ హాల్ పనులను ఆయన పరిశీలించారు. త్వరలో భద్రాచలానికి మంత్రుల పర్యటన ఉన్నందున తప్పనిసరిగా పాఠశాలల్లో తనిఖీ చేయవచ్చని అందుకు హెచ్ఎం వార్డెన్ లు అప్రమత్తంగా ఉండి కొత్తగా రూపొందించిన మెనూ ప్రకారం పిల్లలకు ఆహారాన్ని అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, డి ఈ హరీష్, మిషన్ భగీరథ ఏఈఈ నారాయణ రావు, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, టి ఏ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

**మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి**




**అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్) –** గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేసి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో వివిధ రకాల పారిశుద్ధ్య పనులు చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల సేవలు అందిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల వారి సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తగిన శ్రద్ధ వహించడం లేదని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని గత జనవరిలో ప్రకటించి నేటికీ రెండు నెలలు పూర్తవుతున్నప్పటికీ ఆ వాగ్దానాన్ని రాష్ట్ర ప్రభుత్వం మారిచిందని అన్నారు. ప్రస్తుత రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పంచాయతీ కార్మికుల వేతనాలు కు బడ్జెట్ కేటాయించే విధంగా ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని ,కార్మికుల బకాయిల వేతనాలు చెల్లింపులో జరుగుతున్న జాప్యాని విడనాడాలని ఎస్టిఓ లలో నిలిచిపోయిన కార్మికుల వేతనాలు విడుదల చేయాలని ఎండల తీవ్రత ను దృష్టిలో పెట్టుకొని ఒక పూట పనికి ఉత్తర్వులు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కేసు పాక నరసింహారావు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు యాదగిరి వెంకటప్పయ్య నాయకులు ముత్తరావు, విజయ్, సీతారాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టుతో మండలం సస్యశ్యామలం

**మండల యువజన అధ్యక్షులు నరేష్ బాబు..**



**అన్నపురెడ్డిపల్లి,సూర్య(మేజర్న్యూస్) –** సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా తరలించే గోదావరి నీళ్లతో అన్నపురెడ్డిపల్లి మండలం సస్యశ్యామలం అవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు అన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా మండలంలో నీళ్లు ప్రవహించడంతో శుక్రవారం మండల యువజన అధ్యక్షుల ఆధ్వర్యంలో ఎర్రగుంట గ్రామ శివారులో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు, రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం చేపట్టిన సంవత్సరంలోపే సీతారామ ప్రాజెక్ట్ కాలువ నీళ్లు విడుదల చేస్తానని ఇచ్చిన హామీను వ్యవసాయశాఖ మంత్రి నెరవేర్చుకున్నారని, ఆయన ఇచ్చిన మాటను తూచా తప్పకుండా అమల చేస్తారని రైతుల హర్షం వ్యక్తం చేశారు.జిల్లా అని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అదేవిధంగా వ్యవసాయరంగాన్ని మరింత అభివృద్ధి చెందేందుకు సీతారామ ప్రాజెక్ట్ కాలవ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వేముల రవణ,కట్ట శివ, బోయినపల్లి అనిల్ కుమార్, జూపల్లి గోపాలరావు, వేముల నారాయణ, బోయినపల్లి వెంకటేశ్వరరావు,ముస్తఫా, కోటేశ్వరావు, రహీం, నారకంటి వెంకటేశ్వరావు, వేముల కృష్ణారావు, సుభాని, వెంకటేశ్వరావు, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట మండలకేంద్రంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** దమ్మపేట మండలకేంద్రంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. దీనిలో భాగంగా అర్బన్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం బెజ వాడ పుల్లారావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు రొయ్యల కుమార్ , పాషా ని పరామర్శించిన ఆరోగ్య వివరాలు తెలుసుకొని ధైర్యంగా ఉండాలని సూచించారు. విద్యుత్ షాక్ తో మరణించిన రంగు కోకిల, అనారోగ్యంతో మరణించిన అత్తులూరి పాపారావు, నక్కా సూర్యచంద్రరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఏవైనా ఇబ్బందులు ఉంటే తనను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీలు గౌరవించన చోట సమాజం వర్ధిల్లుతుంది..
### బాలాజీరియల్ ఎస్టేట్ చైర్మన్ వత్సవాయి రవి



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్** స్త్రీలను గౌరవించిన చోట సమాజం వర్ధిల్లుతుందని స్త్రీలు ఎప్పుడైతే పూజించబడతారో అక్కడ దేవతలు ఉంటారని శ్రీ బాలాజీరియల్ ఎస్టేట్ కంపెనీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వత్సవాయి రవిశుక్రవారం వ్యాఖ్యానించారు. నేడు ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం మహిళా దినోత్సవ వేడుకను తమ కార్యాలయంలో తమ కంపెనీలో పని చేస్తున్నటువంటి మహిళలందరును ఆహ్వానించి వేడుకను నిర్వహించటం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భగవంతుడు ప్రతి చోటా తాను ఉండలేక మహిళలను తన ప్రతిరూపంగా సృష్టించారని అటువంటి మహిళలను ఈ సమాజం ఎంతో గౌరవించి వారిని అన్ని రంగాలలో రాణించే విధంగా అవకాశాలను పొందే విధంగా ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. మహిళా దినోత్సవం అంటే ఒక రోజుతో జరుపుకునేది కాదని ప్రతిరోజు కూడా ఇటువంటి గొప్ప వేడుకలను జరుపుకొని మహిళలను గౌరవించాలని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా తమ కంపెనీలో పని చేస్తున్నటువంటి మహిళా మణులతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి మహిళ మణులకు హృదయపూర్వక మహిళా దినోత్సవ శుభాకాంక్షలు రవి తెలియజేశారు. స్త్రీ అంటేనే దయా ప్రేమ జాలి గుణం దాతృత్వం కలిగి ఉంటారని అటువంటి స్త్రీలను ప్రతి ఇంటిలోనూ సమాజంలోనూ గౌరవించినప్పుడే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ప్రతి మహిళా దినోత్సవ వేడుక సందర్భంగా ప్రతి సంవత్సరం కూడా మార్చి 8న తమ కార్యాలయంలో తమ కార్యాలయంలో పనిచేస్తున్నటువంటి మహిళా మణులకు ప్రత్యేకంగా గౌరవిస్తూ మహిళా దినోత్సవ వేడుకలను ఎంతో వైభవంగా జరుపుకుంటున్నామని చెప్పారు.

## శ్రీ చైతన్య స్కూల్, మామిల్లగూడెం బ్రాంచ్‌లో ప్రీ-ప్రైమరీ విద్యార్థుల ఓపెన్ హౌస్ ఈవెంట్ ఘనంగా నిర్వహణ









**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**
శ్రీ చైతన్య స్కూల్, మామిల్లగూడెం బ్రాంచ్‌లో ప్రీ-ప్రైమరీ విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్ ఈవెంట్‌ను ఉత్సాహంగా నిర్వహించారు. చిన్నారులు, టీచర్స్ మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఎంతో ఆకర్షణీయమైన ప్రాజెక్టులు రూపొందించి, వాటిని అందరికీ వివరించారు. ఈ ప్రదర్శనలో ట్రాఫిక్ లైట్లు మోడల్, పోషకాహార ప్రాముఖ్యతను తెలియజేసే ఆహార మోడల్స్, సెన్స్ ఆర్గాన్స్ ప్రదర్శనలు, పశుపక్షుల ఆవశ్యకతను వివరించే ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల సృజనాత్మకత, తమ అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తీకరించిన తీరు ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యపరిచింది. తల్లిదండ్రులు చిన్నారుల ప్రతిభను మెచ్చుకుంటూ, ఈ తరహా కార్యక్రమాలు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు. ఇలాంటి ప్రదర్శనలు చిన్నారులకు కొత్త విషయాలను నేర్పడంతో పాటు, ఆలోచనా విధానాన్ని, కమ్యూనికేషన్ స్కిల్స్‌ను మెరుగుపరచడానికి దోహదపడతాయని డైరెక్టర్ శ్రీవిద్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్ మధుర్, ప్రిన్సిపాల్ నీరజ, ప్రీ-ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి, ప్రీ-ప్రైమరీ ఇంచార్జ్ గీత ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శైలో బంకర్ పుణ్యమా అంటూ మరొకరు బలి
### -రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన గ్రామస్తులు, -కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు.








**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సింగరేణి ఆధ్వర్యంలో నిర్మించిన సైలో బంకర్ నుండి వెలబడుతున్న దుమ్ము, దూళికి మరొకరు మృత్యువాత పడ్డారు. వివరాల్లోకి వెళితే మండల పరిదిలోని కిష్టారం గ్రామంలోని అంబేద్కర్, నగర్, బిసి కాలనీల సమీపంలో నిర్మించిన సైలో బంకర్ ను తొలగించాలని, సైలో బంకర్ ద్వారా వెలబడుతున్న దుమ్ము ధూళితో శ్వాస కోశ సంబంధిత వ్యాధులు ప్రబలి, కాలనీలోని ప్రజలు వరుసగా మృత్యువాత పడుతున్నారని, తక్షణమే కాలనీ వాసులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపచేసి, పునరావాసం కల్పించాలని కోరుతూ గత 27 రోజులుగా కాలనీ వాసులు రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు. గత రెండు రోజుల క్రితం అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన లక్ష్మీనారాయణ(45) శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతూ సత్తుపల్లి ఆసుపత్రికి వెళ్ళాడు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు ఖమ్మం వెళ్లాలని సూచించారు. ఖమ్మంలో పరీక్షించిన వైద్యులు సైతం పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు వెళ్ళాలని సూచించడంతో కుటుంబ సభ్యులు లక్ష్మీనారాయణ ను హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో కోపోద్రిక్తులైన అంబేద్కర్ నగర్, బీసీ కాలనీ ప్రజలు మృతదేహంతో ఖమ్మం , సత్తుపల్లి జాతీయ రహదారిపై కిష్టారం లో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

సైలో బంకర్ కారణంగా లోడింగ్ సమయంలో దుమ్ము , ధూళి లేచి కాలనీ పైకి వస్తున్నడంతో అది పీల్చుతున్న ప్రజల ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి అంటూ ఆవేదన చెందుతున్నారు. ఇలా ప్రతి వారానికి ఒక వ్యక్తి మృతి చెందుతున్న సింగరేణి అధికారులకు నాయకులకు చీమకుట్టినట్లు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నెల రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం తమపై కనికరం చూపటం లేదంటూ, మా సమస్యను పరిష్కరిస్తారా... లేదా ఊరంతా శవాలు దెబ్బగా మారుస్తారా అంటూ కోపోద్రిక్తులవుతున్నారు కాలనీవాసులు. రాస్తారోకో తో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోవడంతో సమాచారం అందుకున్న సిఐ కిరణ్ కుమార్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులతో చర్చించారు త్వరలోనే సింగరేణి అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలపడంతో కాలనీవాసులు శాంతించి రాస్తారోకోని విరమించారు.

## పేరుకే వెలుగు... అంత చీకటే.... కథనానికి స్పందన
### -సెర్ఫ్ కార్యాలయానికి అసిస్టెంట్ డి ఆర్ డి ఎ, -అవినీతిపై చేపట్టిన విచారణ





**కల్లూరు మార్చి 7 (సూర్య న్యూస్):**
ఐకెపి కార్యాలయంలో కోట్ల రూపాయల స్త్రీనిధి రుణాలు స్వాహా అయ్యాయని సూర్య దినపత్రికలో ప్రచురితమైన పేరుకే వెలుగు.. అంతా చీకటే స్త్రీనిధి రుణాలు గోల్ మాల్ నిజాయితీకి నిందలా..? కథనానికి జిల్లా అధికారులు స్పందించారు. మండలంలోని సెర్ఫ్ కార్యాలయానికి ఖమ్మం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ విచారణకు ఆదేశించడంతో అసిస్టెంట్ డి ఆర్ డి ఏ మహమ్మద్ నూరుద్దీన్, స్త్రీనిధి రీజినల్ మేనేజర్ రవీంద్ర నాయక్ వెలుగు కార్యాలయంలో విచారణ జరిపారు. మండలంలో ఉన్న 45 వివో లకు సంబంధించిన రికార్డులను క్షుణంగా పరిశీలించి అవినీతికి బాధ్యులైన వారిని ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని, వారిపై చర్యలు ఉంటాయని అన్నారు. మండల వ్యాప్తంగా జిల్లా అధికారుల ఆదేశాలతో సమగ్ర ఆడిట్ లు నిర్వహించి సంఘ సభ్యులకు అన్యాయం జరగకుండా రుణాల అవకతవకల విషయంలో రికవరీ కొరకు చర్యలు చేపడతామని అన్నారు. ప్రతి సంఘ సభ్యురాలు నష్టపోకుండా చూడటమే మా బాధ్యత అన్నారు. అధికారులు చేపట్టిన విచారణతో పూర్తిస్థాయిలో మండల వ్యాప్తంగా ఎన్ని కోట్ల రూపాయలు అవినీతికి గురయ్యాయో, ఏ పంచాయతీలో ఎంత మొత్తంలో నిరుపేదల సొమ్ము దుర్వినియోగం అయ్యాయో పూర్తి వివరాలతో తరువాత కథనంలో.... ఈ కార్యక్రమంలో ఏపిఎం బీరవల్లి రాంబాబు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వకుళా మాత కళ్యాణమండపం ప్రారంభోత్సవం...

## అతిథులుగా తుమ్మల, ఎంపీ రఘురామిరెడ్డి, మల్లు నందిని











**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో జమలాపురం గ్రామానికి చెందిన ఖమ్మం కెఎన్ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరు కోటేశ్వరరావు నిర్మల కుమారి దంపతులు నూతనముగా నిర్మించిన శ్రీ వకుళమాత స్టేడియం (శ్రీవారి కల్యాణ మండపం) శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమం లో భాగంగా ఏర్పాటు చేసిన యాగమండపంలో ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలను తిరుమల తిరుపతి ఆలయాల వేద పండితులు జూనూతుల త్రివేది శర్మ బ్రహ్మత్వంలో దాతలు తుళ్లూరు కోటేశ్వర నిర్మల కుమారి దంపతులు ఘనంగా నిర్వహించారు. యాగశాలలో ఆవాహన చేసినటువంటి నవగ్రహ, యోగిని, క్షేత్రపాలక, వాస్తు పురుష, సర్వతో భద్ర మండల సహిత అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులకు ప్రాత కాల అర్చనలు, తధాంగ హెూమములు, బలిహరణ, అవబృద స్నానం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం యాగశాల నుండి కలశ మును, ఉత్సవమూర్తులను కోలాటం, భజన బృందం సభ్యులు, ప్రభలతో ఊరేగింపుగా గిరి ప్రదక్షిణచేసి కళ్యాణ మండపం వరకు తీసుకొని వచ్చి ఉదయం 8 గంటలకు కలశస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమలా పురం గ్రామంతో పాటుగా రెండు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు, వివిధ రాజకీయ నాయకులు, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,



ఎంపీ రామ సహాయం రఘురామరెడ్డి మల్లు నందిని ముందుగా జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది వారికి ఆలయం మర్యాదతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం కళ్యాణ మండపంలో జరిగిన స్వామివారి కళ్యాణ కార్యక్రమంలో పాల్గొని పట్టు వస్త్రములను సమర్పించారు. కళ్యాణ మండవ ప్రారంభోత్సవ కార్యక్రమం లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ శ్రీ రాయల్ నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూప్పాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల యుగంధర్, విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్



ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ చావా రామకృష్ణ, మండలం లోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ఎంతో సుంద రంగా వకుళా మాత స్టేడియంను నిర్మించి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి అప్పగిస్తున్న కోటేశ్వరరావు దంపతుల ను, వారి కుటుంబ సభ్యులను అభినం దించారు.

సాయంత్రం ఉత్సవ విగ్రహాలను జమలాపురం గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. గ్రామం అంత ఆడప డుచుల రాకతో, బంధుమిత్రులతో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిషనర్ సునీల్ దత్, ట్రైనీ ఐపీఎస్ రిత్విక్ సాయి, జిల్లాదేవాదాయ శాఖ అధికారి ఎం వీరస్వామి, ఈవో కొత్తూరు జగన్మోహనరావు, అనుమోలు .వెంకటకృష్ణారావు, వేజెండ్ల సాయి, సొసైటీ చైర్మన్ మలుపురి శ్రీనివాసరావు, అధికారులు, గ్రామస్తులు, భక్తులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలకుండా సిఐ మధు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. సుమారు 15 వేల మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# సమస్యలతో సతమతం అవుతున్న ఇందిరమ్మ కాలనీ వాసులు

**-నివాసం ఉంటున్న పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలి ఇవ్వాలి**

**-వర్షాకాలం వరదలతో మునగకుండా అధికారులు చర్యలు చేపట్టాలి**

**-సైడ్ డ్రైనేజ్, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి,-ఇందిరమ్మ కాలనీలో పర్యటించిన సిపిఎం బృందం**

**- సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**

**వైరాసూర్యమేజర్ న్యూస్ః**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు ఇందిరమ్మ కాలనీ వాసులు పలు రకాల సమస్యలతో సతమతం అవుతున్నారని, నివాసం ఉంటున్న వారికి ఇండ్ల స్థలాల పట్టాలు ప్రభుత్వం అందించలేదని, ఇంటి నెంబర్లు కేటాయించలేదని, ఇండ్లు ఆన్లైన్ లో నమోదు కాలేదని, వర్షాకాలం వస్తే వరదలతో కాలనీ మునిగి పోతుందని స్థానికులు సిపిఐ(ఎం) బృందం పర్యటన సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రంతో పాటు పట్టణ నాయకులు కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, గుడిమెట్ల మోహనరావు ఇంది రమ్మ కాలనీలో పర్యటించి ప్రజలను సమస్యలను అడిగి తెలుసకున్నారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిం చడంలో ప్రజా ప్రతి నిధులు, అధికారులు, ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శి ంచారు. ప్రతి సంవత్సరం కాలనీ వరద ముంపుకు గురవుతుందని, వరదలు వచ్చినప్పుడు పునరావాస కేంద్రాలకు తరలించడం, రెండు కేజీల బియ్యం, రెండు దుప్పట్లు ఇచ్చి అదికారులు చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. వరద నీరు ప్రవహించే వాగులో విపరీతంగా చెట్లు పెరిగాయని,





వాగులో పెరిగిన చెట్లు తోలగించి పూడిక తెలియాలని, రేషన్ కార్డులు, వితంతు, వృద్ధాప్య పెన్షన్లు అందక పేదవాళ్లు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు.

పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ కాలనీలో నేలకున్న సమస్యలపై మున్సిపల్ అధికారులు స్పందించి పరిష్కారానికి చోరవ చూపాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్య ంలో మార్చి 12వ తేదీన మున్సిపాలిటీ వద్ద జరుగు మహాధర్నాలో ప్రజ లందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో స్థానికులు నాగేశ్వరరావు, సతీష్ గౌడ్, సతీష్ చారి, భూక్యా వెంకటేశ్వర్లు, రమేష్, ప్రసాద్, లక్ష్మి, మీరాబీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టసుఖాలలో భాగస్వామ్యం అవుతా....

**-ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.**

**- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శంఖుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
ప్రజల కష్టసుఖాలలో భాగస్వామ్యం అవుతానని సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి దయానంద్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన కొత్తూరులో మంజూరైన 102 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆమె శంఖుస్థాపన చేశారు. అధికారంలోకి అనతికాలంలోనే ఎన్నో బృపత్తర పథకాలను ప్రవేశ పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం సొంతింటి కలను నెరవె ర్చడం చారిత్రక నిర్ణయ మన్నారు. ఇళ్లు ఇప్పిస్తామని మీ వద్దకు వచ్చే దళారులను నమ్మవద్దని చెప్పారు. మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశంతో రుణాల ఇవ్వడంతో పాటు ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్లను నియోజకవర్గానికి 3500ఇళ్లను ఇస్తుందని చెప్పారు. ఎప్పటినుంచో వెనుకబడిన సీతారామ ప్రాజెక్టు ను రాష్ట్ర మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో సీతారామ ప్రాజెక్టుతో నేడు ఉమ్మడి జిల్లాలో గోదావరి జలాలతో బీడువారిన భూములు సస్యశ్యామలం అవుతున్నాయన్నారు. ఎటువంటి పక్షపాతం లేకుండా అన్నివర్గాలను న్యాయం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఇంది రమ్మ ఇళ్లను సైతం అసలైన లబ్ధిదారులను ప్రభుత్వం ఎంపిక చేస్తుందన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సొంత నియోజక వర్గంగా సత్తుపల్లి పై దృష్టి సారిస్తున్నారని, ఆయన చొరవతో మరిన్ని ఇళ్లను గ్రామాలకు కేటాయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కొత్తూరులో ఇళ్లను పూర్తి చేయడంలో మొదటి, రెండవ, మూడవ స్థానంలో నిలిచిన వారికి రూ.30వేల నగదు ప్రోత్సాహకాలను అందిస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల నరేందర్ రెడ్డి, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, మేకా సతీష్ రెడ్డి, దేశిరెడ్డి వెంకట్రామిరెడ్డి, ఐనంపూడి శ్రీనివాస రావు, బొమ్మా రెడ్డి కేశవరెడ్డి, కాన్నేని సత్తిబాబు, దేశిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, కనమతరెడ్డి కేశవరెడ్డిలతో పాటు చల్లగుల్ల కృష్ణయ్య, భీమిరెడ్డి నరసింహారెడ్డి, చల్లగుల్ల నరసింహారావు, ఉడతనేని అప్పారావు, గాదె చెన్నారావు, దోమ ఆనంద్ బాబు, శివావేణు, చలసాని సాంబశివరావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, మందపాటి ముత్తారెడ్డి తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతతో ఇందిరమ్మ పాలన....

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**-రాబోయే 10 రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత పంపిణి పూర్తి**

**-మార్చి నెలాఖరు నాటికి అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తాం**

**-కూసుమంచి మండలంలో పర్యటించి కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ, పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి**





**సూర్య బ్యూరో /కూసుమంచి, మేజర్ న్యూస్ మార్చి- 07:** అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతతో ఇందిరమ్మ పాలన కొనసాగిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కూసుమంచి మండలంలో పర్యటించారు. ముందుగా కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి కూసుమంచి మండలానికి చెందిన (27) మందికి, తిరుమలాయ పాలెం మండలానికి చెందిన (52) మందికి కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదవాడి ప్రభుత్వం రావాలని, ఇందిరమ్మ రాజ్యం పాలన కావాలని, అందరి దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి సరిగ్గా 15 నెలలు పూర్తయిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సాధ్యమైనంత మేరకు కొన్ని పూర్తి చేశామని అన్నారు. ప్రతి మండలంలోని ఒక గ్రామంలో పైలట్ ప్రాజెక్టు క్రింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 10 రోజులలో ఇందిరమ్మ మొదటి విడత పంపిణి పూర్తి చేస్తామని అన్నారు. మార్చి నెలాఖరు నాటికి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తామని మంత్రి తెలిపారు. మహిళలకు భరోసా కల్పించే విధంగా ప్రజా ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. మహిళలకు ప్రయోజనం చేకూర్చేలా ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేని కారణంగా తులం బంగారం కొద్దిగా సమయం పడుతుందని, అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యత కల్పిస్తు పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తూ,



రైతులకు, మహిళలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల కాలంలోనే దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా 55 వేల 562 ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. పేదలకు మంచి జరిగే కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో దేవుని దయతో ఇచ్చిన ప్రతి హామీ ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. అనంతరం కూసుమంచి మండలం తుర్కగూడెం లో ఎం.జి.ఎన్.ఆర్.ఈ. జి. ఎస్. నిధులు 20 లక్షలతో, కేశవపురం గ్రామంలో 10 లక్షలతో, గోపాలరావు పేట (జీళ్ల చెరువు జి.పి)లో ఎం.జి.ఎన్.ఆర్.ఈ. జి.ఎస్. నిధులు 10.4 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, జెడ్పీపి నిధులు 9 లక్షలతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 6 లక్షల సబ్సిడీతో సంచార చేపల విక్రయం వాహనం పంపిణీ..

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలి**

**-60 శాతం సబ్సిడీతో ఇందిరమ్మ మహిళా శక్తి క్రింద మహిళలకు పంపిణీ**




**సూర్య బ్యూరో కూసుమంచి, మేజర్ న్యూస్ మార్చి 07:** 6 లక్షల సబ్సిడీ తో సంచార చేపల విక్రయం వాహనం పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మహిళా లబ్ధిదారులకు 10 లక్షల రూపాయల విలువ గల సంచార చేపల విక్రయం వాహనాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వ్యాపార యూనిట్ లను ఏర్పాటు చేసి మహిళల స్వాలంబన దిశగా చర్యలు చేపట్టామని అన్నారు. అర్హులైన మహిళలకు 10 లక్షల రూపా యలు విలువ చేసే సంచార చేపల



విక్రయం వాహనంను అందిస్తున్నామని అన్నారు. 6 లక్షల రూపాయల సబ్సిడీ, 3 లక్షల రూపాయలు లబ్ధిదారుని వాటా, లక్ష రూపాయల సెర్ఫ్ బ్యాంక్ లింకేజీ రుణాలతో ఇట్టి వాహనాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇట్టి యూనిట్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జే వి ఆర్ ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన జ్ఞాన దత్తత కార్యక్రమంలో పాల్గొన్న మట్టా

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక జే వి ఆర్ ప్రభుత్వ కళాశాల నందు ఏర్పాటు చేసిన జ్ఞాన దత్తత కార్యక్రమంలో శుక్రవారం నాడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, పట్టణ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, తోట సుజలా రాణి, పట్టణం,మండలం నాయకులు, కార్యకర్తలు,విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యం అంటే... ప్రభుత్వానికి అంత నిర్లక్ష్యమా...

**-మధిర 100 పడకల ఆసుపత్రి పరిశీలనలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు**

**మధిర సూర్య మేజర్ న్యూస్**
గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మధిర 100 పడకల ఆసుపత్రి 15 నెలలుగా ప్రారంభానికి నోచు కోకపోవడం దురదృష్టకరమని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. 100 పడకల ఆసుపత్రి గేటు వద్ద బి ఆర్ఎస్ నాయకులతో కలిసి ఆసుపత్రి వెంటనే ప్రారంభించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం పట్ల ఇంతటి నిర్లక్ష్యం వహించడం సరికాదని 15 నెలలుగా ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఆసుపత్రిని స్వయానా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర లో ప్రారంభిచక పోవడం మధిర ప్రజల దురదృష్టమని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కెసిఆర్ ప్రభుత్వాసుపత్రులకు పెద్దపీట వేసి ప్రభుత్వాసుపత్రులు అంటే నమ్మకం, భరోసా కల్పించారు అలాంటి నమ్మకాన్ని భరోసాని కనీసం కొనసాగించలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని , కెసిఆర్ కట్టించిన ఆసుపత్రులను, నియమించిన వైద్య సిబ్బందిని ఉపయోగించుకొని ప్రజలకు వైద్య సేవలు ఇకనైనా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, ఉద్యమకారులు గడ్డం భద్రయ్య, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కటికల సత్యనారాయణరెడ్డి, మాజీ కౌన్సిలర్ అప్పారావు,ఆళ్ల నాగబాబు,ఉమరెడ్డి, మాజీ సర్పంచ్ బొగ్గుల వీరారెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.



# సాధన చేస్తే విజయం సాధ్యమే

-బ్యాడ్మింటన్ ఆల్ ఇండియా నైన్త్ ర్యాంకర్ గగన.

-విశ్వశాంతి విద్యార్థిని గగనకు ఎంఈఓ అభినందనలు.

-మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

కృషి ఉంటే మనుషులు రుషులవుతారు... సాధన చేస్తే మనిషికి ఏదైనా సాధ్యమే...అనుకున్నది సాధించాలంటే కోరిక బలంగా ఉండాలి... అంటుంది విశ్వశాంతి విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న కొలిపినేని గగన శ్రీ . ఈ బాలిక బాల్ బ్యాడ్మింటన్ లో ఆల్ ఓవర్ ఇండియా నైన్త్ ర్యాంకర్ .

ఇప్పటివరకు 63 మ్యాచ్లలో మ్యాచ్లలో పాల్గొన్న గగన జాతీయ స్థాయిలో రాణిస్తుంది. ఇటీవల జైపూర్ లో జరిగిన పోటీలో జాతీయస్థాయి థర్డ్ ప్లేస్ సాధించింది. తెలంగాణ ప్రభుత్వము నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలో ప్రతిభ కనపరచడం ద్వారా మధ్యప్రదేశ్లో జరిగిన జాతీయ స్థాయి పోటీలలో రాణించింది. అండర్ 15 విభాగంలో హైదరాబాదులో జాతీయ స్థాయి పోటీల్లో డబుల్స్ లో మూడో స్థానం సాధించింది. గత ఏడాది వైజాగ్ లో ప్రథమ స్థానం, గర్ల్స్ డబుల్స్ విభాగంలో ప్రథమ స్థానం సాధించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ (ఎంఈఓ) నక్కా రాజేశ్వరరావు గగనతో మాట్లాడారు.

ఎంఈఓ : ఏ క్లాస్ చదువుతున్నావ్?.

గగన : విశ్వశాంతి విద్యాలయంలో పదవ తరగతి.

ఎంఈఓ: కుటుంబ నేపథ్యం?.

గగన : తండ్రి కొలపనేని అనిల్ కుమార్ సాఫ్ట్వేర్ ఇంజనీర్. తల్లి సువర్ణ సుధారాణి ఏపీ జెన్కో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.

ఎంఈఓ: బ్యాట్మెంటన్ లో ఎన్ని సంవత్సరాలుగా సాధన జరుగుతుంది?.

గగన: హైదరాబాదులో భాస్కర్ బాబు బ్యాడ్మింటన్ అకాడమీ లో గత 4 సంవత్సరాలుగా శిక్షణ పొందుతున్న.

ఎంఈఓ: ఇప్పటివరకు ఏ రాష్ట్రాలలో ఆడావు?

గగన: హర్యానా, పంజాబ్, గోవా ,ఉత్తర ప్రదేశ్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ తదితరచోట్ల మొత్తం 63 టోర్నమెంట్లో పాల్గొనడం జరిగింది.

అండర్ 17 లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ విన్నర్ .ఈ సంవత్సరం తెలంగాణ స్కూల్ గేమ్స్ విభాగంలో థర్డ్ ప్లేస్ సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికై మధ్యప్రదేశ్లో పోటీల్లో పాల్గొన్న.



ఎంఈఓ: నీకు ర్యాంక్ ఎవరు ఇస్తారు?

గగన:బ్యాడ్మింటన్అసోసియేషన్ ఆఫ్ ఇండియా ర్యాంకులు ప్రకటిస్తుంది.

ఎంఈఓ: ప్రస్తుతం నీ ర్యాంక్ ఎంత?.

గగన: గతంలో ఆల్ ఓవర్ ఇండియా 25 ర్యాంక్. ప్రస్తుతం అండర్ 17 విభాగంలో 9వ స్థానంలో ఉన్నాను.

ఎంఈఓ: నీ లక్ష్యం ఏంటి?.

గగన: ఇండియాలో బ్యాడ్మింటన్ లో ఫస్ట్ ప్లేస్ సాధించాలి. ఒలంపిక్స్ లో పాల్గొనాలి అనే లక్ష్యంతో రోజుకు 8 గంటలపాటు ప్రాక్టీస్ చేస్తున్న.

ఎంఈఓ: ప్రాక్టీస్ ఎలా ఉంటుంది?.

గగన: ఉదయం 4:30 గంటలకు గ్రౌండ్కి ఫిట్నెస్ నిమిత్తం,8 గంటలకు బ్రేక్ ఫాస్ట్ చేసి జిమ్ కి. ఆ తర్వాత అకాడమీలో శిక్షణ ఉంటుంది.




ఎంఈఓ:ఫిట్నెస్ కొరకు ఫుడ్ హ్యాబిట్స్, డైట్ డైట్ ఎలా ఉంటాయి?.

గగన: బ్రౌన్ రైస్ , ఎగ్స్, మొలకలు, రాగి జావా, పచ్చి కాయ కూరలు( కొన్ని ). జ్యూస్, ఫ్రూట్స్, కొన్ని రకాల గింజలు, డ్రై ఫూట్స్.....

ఎంఈఓ : బ్యాడ్మింటన్ నేర్చుకోవడానికి సంవత్సరానికి ఎంత ఖర్చు అవుతుంది?.

గగన: రూ.4 నుంచి 5 లక్షలు ఖర్చు అవుతుంది.

ఎంఈఓ: స్పాన్సర్స్ ఉన్నారా?. గగన: ముప్ప కన్స్ట్రక్షన్ కంపెనీ ఆర్థిక సహాయం అందజేస్తుంది. ఇతరులు కూడా ముందుకు వస్తున్నారు.

ఎంఈఓ: టెన్త్ ప్రిపరేషన్ ఎలా ఉంది?

గగన: పరీక్షలకు ఇంకా పది రోజులు సమయం. అయినా లక్ష్యసాధనలో ఒక పూట స్కూల్ కి, రెండో పూట బ్యాడ్మింటన్ ప్రాక్టీస్ చేస్తున్నా.

ఎంఈఓ: ఆల్ ది బెస్ట్!.

నీ లక్ష్యం నెరవేరాలని, ఒలంపిక్స్ లో రాణించాలని ఆశిస్తున్నా. నీకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

## స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే జారె





**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)-**

దమ్మపేట మండల కేంద్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ శుక్రవారం నిర్వహించారు. దీనిలో భాగంగా ఎమ్మెల్యే, వివిధ శాఖల సిబ్బందితో కలిసి ప్రధాన రహదారిపై రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాలను తొలగించి రహదారిని పరిశుభ్రంగా చేసే కార్యక్ర ఁమాని కి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరి భాగస్వామ్యంతో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం గర్వకాం ఁణంగా ఉందన్నారు. పరిశుభ్రత జీవితంలో ప్రతి వ్యక్తికి చాలా ప్రాము ఖ్యమైనదని, పరిసరాలు శుభ్రంగా ఉంటే ప్రజల ఆరోగ్యమే కాకుండా సమాజం కూడా శుభ్రంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్మిక సోదరులు కూడా ఎంతో కష్టపడి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు విశేషంగా కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పరిసరాల పరిశుభ్రత అనేది కేవలం కొందరి బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిం చాలన్నారు. చెత్తను రోడ్లపై వేయకుండా నిర్దేశించిన ప్రదేశాలలో ఉంచి పంచాయితీ సిబ్బందికి సహకరిం చాలన్నారు. అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ఈ నియోజకవర్గాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9న ఖమ్మంలో రవన్న వర్ధంతి సభ

**-సిపిఐ ఎంఎల్ ప్రజా పంథాలో రవన్న సేవలు మరువలేనివి**

**-సభను జయప్రదం చేయ్యాలని పిలుపునిచ్చిన జాటోత్ కృష్ణ**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** విప్లవ కమ్యూనిస్టు యోధుడు సిపిఐ ఎంఎల్ వ్యవస్థాపకుడు, ప్రజాపంథా మార్గ నిర్దేశీ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 9వ వర్ధంతి సభ ఈనెల 9న ఖమ్మం పట్టణంలో నిర్వహించనున్నట్లు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు ప్రకటనలో తెలిపారు. మండలంలోని గుళ్ళరేవు,పడమట నర్సాపురం, అన్నారుపాడు, వీరభద్రపురం లో రవన్న వర్ధంతి సభకు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోతు కృష్ణ మాట్లాడుతూ 1969 లో డిగ్రీ చదువు ను వదిలి రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) ఎస్ఎఫ్ లో బత్తుల వెంకటేశ్వరరావు తో పనిచేస్తూ 1970-72 సమయంలో రహస్యం జీవితంలోకి వెళ్ళాడని తెలిపారు. 50 సంవత్సరాలు రహస్య జీవితం గడుపుతూ 2016 మార్చి 9న బ్రెయిన్ స్ట్రోక్ గురై అమరుల య్యారన్నారు. పార్టీలో 1980 నుంచి డీవీకే, వివి, రవన్న కలిసి రాజకీయాలకు వ్యతిరేకంగా అంతర్గత పోరాటం చేశారని, విప్లవ ఉద్యమాన్ని సరైన దిశలో నడిపేందుకు అవసరమైన వ్యూహంతో అంతర్గత పోరాటం నడిచిందని వివరించారు.అంతర్గత పోరాటంలో రాయల సుభాష్ చంద్రబోస్ దృఢంగా నిలబడ్డాడరని, ఆంధ్ర రాష్ట్రంలో మెజార్టీ ఉద్యమాన్ని నిర్వహిస్తూ రాష్ట్రంలో ప్రజాపంథాకు రాజకీయ సైదాంతిక నిర్మాణ గుర్తింపును తెచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు, బానోతు ధర్మ, మండల నాయకులు రాయల సిద్దు, కల్లోజి నరేష్,సేవ్య రమేష్ జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ కరువైంది..

### - నాయకురాలు ఎస్కే జరీనా బేగం..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

దేశంలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని మహిళలకు రక్షణ కరువైందని మహిళా సంఘం నాయకురాలు ఎస్కే జరీనా బేగం అన్నారు. మండల పరిధిలోని కొండాయి గూడెం గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా సంఘం దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా నాయకురాలు జరీనా బేగం పాల్గొని మాట్లాడుతూ పాలకులు ఎన్ని చట్టాలు తెచ్చినా మహిళల మీద జరుగుతున్న దాడులు ఆగటం లేదని, మహిళా లోకం అందరు పిడికిలి బిగించి ఉద్యమించి, దాడులకు వ్యతిరేకంగా పాలకవర్గ ప్రజా వ్యతిరేక విధానాలకు ఉద్యమించాలని, స్వేచ్ఛ స్వతంత్రం కోసం మహిళలు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరుస రాజేశ్వరి, కారం సారక్క, కుమారి, సుశీల, లత, సత్యవతి, రాధా, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన మువ్వా



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

భారీ నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు పెనుబల్లి మండలంలో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నవ దంపతులను అశ్వీర్వదించారు. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామానికి చెందిన నీలాల గోపి, అన్నవరం దంపతుల కుమారుడు వివాహానికి మువ్వా విజయ్ బాబు హాజరై వదూవరులు శివాజీ పావని లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మువ్వా అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శనివారం విద్యుత్కు అంతరాయం



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మార్చి 7 :** పెద్దకోరుకొండి విద్యుత్తు సబ్ స్టేషన్ ఉప కేంద్రం పరిధిలో గల గ్రామాల రైతన్నలకు గ్రామ ప్రజలకు తెలియ జేయునది ఏమనగా ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్తు స్తంభాల క్రింద చెట్లను తొలగించడం జరుగుతుందని అందులో భాగంగా ఇట్టి పెద్ద కోరుకొండి విద్యుత్తు సబ్ స్టేషన్ ఉపకేంద్రం పరిధి లో గల గ్రామాల రైతన్నలు గ్రామ ప్రజలు విద్యుత్తు అధికారులకు సహకరించగలరని విద్యుత్తు అసిస్టెంట్ ఇంజనీర్ రామ్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

## నేటి నుండి పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి జాతర



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్** మండలంలోని కొమ్మి నేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు శనివారం నుండి ప్రారంభం కానున్నాయి. జాతర ఉత్సవాలు 8,9,10,11 తేదీల్లో నిర్వహించను న్నారు. శుక్రవారం రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గ్రామ పెద్దలు జాతర ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు సమావేశం అయ్యారు. స్వామివారి జాతర ను కల్యాణోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని వర్గాలకు కులాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మేకల మల్లి బాబు యాదవ్, డి హనుమంతరావు, ఆలయ పూజారి సుగంధం రామలింగేశ్వర శర్మ, జాతర ఉత్సవ కమిటీ సభ్యులు భానోత్ నరసింహ నాయక్, మేకల మల్లికార్జునరావు, మేకపోతుల మహేష్, శీలం పుల్లయ్య, జలగం శ్రీను,పాటి బండ్ల ప్రసాద్, దొడ్ల నాగేశ్వరరావు, అంబటిపూడి శ్రీనివాసరావు, దిండిగల శబరి నాథ్,బోడ శ్రీను, బత్తుల ఉపేందర్, బత్తుల నాగరాజు, చల్లా మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, మొగిలి శ్రీను, జన్నారపు లింగయ్య, బత్తుల వీరబాబు, అంబడి పూడి వెంకటయ్య, దండగుల దేవేందర్, దొడ్ల మల్లేష్, అయితబోయిన సత్యం భానోత్ భీముడు, కొమ్మినేని శ్రీనివాసరావు,భూక్య నాగేంద్రబాబు, పసుమర్తి సత్యనారాయణ, దొడ్ల వేణు, గాడిపల్లి సైదులు, జలగం లచ్చయ్య, కే రాంబాబు మల్లికార్జున్, ఉపేందర్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర సాధనతోనే ఫలితం...

### – సిపిఐ మండల సమితి సభ్యులు దండి రంగారావు




**ఖమ్మం రూరల్ సూర్య న్యూస్ :** నిరంతర సాధన ద్వారానే నేర్చుకున్న నైపుణ్యానికి ఫలితం దక్కుతుందని సిపిఐ మండల సమితి సభ్యులు దండి రంగారావు అన్నారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల అయోధ్య నగర్-4లో మాతృశ్రీ ఫౌండేషన్ సౌజన్యంతో జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో మహిళలకు రెండు నెలలు నిర్వహించిన స్వయం ఉపాధి శిక్షణ ముగింపు వేడుకలను నిర్వహించారు. తొలుత 80 మంది మహిళలకు మాతృశ్రీ ఫౌండేషన్ తరపున శిక్షణ పొందిన సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో దండి రంగారావు మాట్లాడుతూ... సొంత నైపుణ్యాల ద్వారా ఎలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనైనా ఉన్నతంగా జీవించడానికి నిలబెడతాయన్నారు. మనం నేర్చుకున్న నైపుణ్యాన్ని నలుగురికి నేర్పించినప్పుడు పని తీరు మరింత మెరుగవుతుందన్నారు. బంగారు భవిష్యత్తు కావాలంటే కచ్చితంగా పట్టుదల ఉండాలని మహిళలకు సూచించారు. అనంతరం ముందస్తు ఉమెన్స్ డే వేడుకలను మహిళలు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి వెంపటి సురేందర్, ఏఐవైఎఫ్ యువజన సంఘం సభ్యుడు అక్ర%శీ%(చోటు), జన శిక్షణ సంస్థాన్ జిల్లా డైరెక్టర్ వై. రాధాకృష్ణ, మాతృశ్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు జాస్మిన్, చాందిని, కాలనీవాసులు జ్వాల, రాధిక ,లక్ష్మీరెడ్డి, ప్రసన్న, రత్న ,తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నేత...లింగ వెంకటనారాయణకు మాతృవియోగం

### – నివాళులర్పించిన భాగం, మౌలానా, దండి, సిపిఐ శ్రేణులు, పలు పార్టీల నేతలు







**ఖమ్మం రూరల్ సూర్య న్యూస్ :** ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామానికి చెందిన సిపిఐ మండల కార్యవర్గ సభ్యుడు లింగ వెంకట నారాయణ కు శుక్రవారం మాతృ వియోగం జరిగింది. ఆయన తల్లి లింగ మల్లమ్మ (85) గుండెపోటుతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో భౌతిక కాయంపై ఎర్రజెండాను కప్పి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం లింగా వెంకట నారాయణ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు .అలాగే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి నివాళులర్పించారు.

మృతురాలికి కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు, సింగు నరసింహారావు, మిడకంటి చిన్న వెంకటరెడ్డి, అజ్మీర రామ్మూర్తి నాయక్ , సిద్ధినేని కర్ణ కుమార్ , జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్ , ఉన్నం రంగారావు, ఎడ్లపల్లి శంకరయ్య , ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజ నేయులు, ఏఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికల రామకృష్ణ , మహిళా సంఘం జిల్లా నాయకులు పోటు కళావతి, సీతామాలక్ష్మి , నిర్మల, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ , మండల కార్యవర్గ సభ్యులు ఏలూరి భాస్కర్ , పాసంగుల చంద్రావు , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు మద్ది కిషోర్ రెడ్డి, కేతినేని వేణు, తిప్పని రాజశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు, మాజీ జెడ్పిటిసి ఎండపల్లి వరప్రసాద్, నాయకులు ఇంటూరి శేఖర్, కళ్లెం వెంకటరెడ్డి, మట్ట వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి ఊరడి సుదర్శన్ రెడ్డి, నాయకులు నంద్ర ప్రసాద్ నందిగామ కృష్ణ మోరబోయిన పుల్లయ్య వడ్లమూడి నాగేశ్వరరావు లాలు బాబు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు గుర్రం అచ్చయ్య బందెల వెంకయ్య, మలీదు నాగేశ్వరరావు, రెంటాల యాదగిరి, బాలిని యాదగిరి, కొట్టే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి జాతర

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్** మండలంలోని కొమ్మి నేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు శనివారం నుండి ప్రారంభం కానున్నాయి. జాతర ఉత్సవాలు 8,9,10,11 తేదీల్లో నిర్వహించను న్నారు. శుక్రవారం రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గ్రామ పెద్దలు జాతర ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు సమావేశం అయ్యారు. స్వామివారి జాతర ను కల్యాణోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని వర్గాలకు కులాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మేకల మల్లి బాబు యాదవ్, డి హనుమంతరావు, ఆలయ పూజారి సుగంధం రామలింగేశ్వర శర్మ, జాతర ఉత్సవ కమిటీ సభ్యులు భానోత్ నరసింహ నాయక్, మేకల మల్లికార్జునరావు, మేకపోతుల మహేష్, శీలం పుల్లయ్య, జలగం శ్రీను,పాటి బండ్ల ప్రసాద్, దొడ్ల నాగేశ్వరరావు, అంబటిపూడి శ్రీనివాసరావు, దిండిగల



శబరి నాథ్,బోడ శ్రీను, బత్తుల ఉపేందర్, బత్తుల నాగరాజు, చల్లా మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, మొగిలి శ్రీను, జన్నారపు లింగయ్య, బత్తుల వీరబాబు, అంబడి పూడి వెంకటయ్య, దండగుల దేవేందర్, దొడ్ల మల్లేష్, అయితబోయిన సత్యం భానోత్ భీముడు, కొమ్మినేని శ్రీనివాసరావు,భూక్య నాగేంద్రబాబు, పసుమర్తి సత్యనారాయణ, దొడ్ల వేణు, గాడిపల్లి సైదులు, జలగం లచ్చయ్య, కే రాంబాబు మల్లికార్జున్, ఉపేందర్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కాలినడకన ఇంద్రకీలాద్రికి....

### -మంత్రి తుమ్మల బాగుండాలి


### – సీతారామ ప్రాజెక్టు గోదావరి జలాలు విడుదల



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...** రాష్ట్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు తలమానికంగా కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సీతారాముల ఎత్తిపోతల ప్రాజెక్టు నుండి గోదావరి జలాన్ని విడుదల చేయటం పట్ల కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలోని రామచంద్రపురం గ్రామస్తులు ఆనందోత్సవాల మధ్య కాలినడకన కనకదుర్గమ్మ దర్శనానికి బయలుదేరారు. శుక్రవారం ఉదయం పాదయాత్రతో వియ్యం బంజర్ గ్రామానికి చేరుకున్నారు. తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో తన కలను సాకారం చేస్తూ గోదావరి వీటిని సీతారామ ప్రాజెక్టు ఎత్తిపోతల పథకం ద్వారా కొత్తగూడెం జిల్లా ములకలపల్లి ఎత్తిపోతల నుండి నీరు విడుదల చేయడం పట్ల రామచంద్రపురం గ్రామస్తులు మంత్రి తుమ్మ లను ఆశీర్వదిస్తూ ఆయన క్షేమం కోరుతూ విజయవాడ కనకదుర్గమ్మకు మొక్కులు తీర్చుకునేందుకు సుమారు 37 మంది రామచంద్రపురం గ్రామస్తులు పాదయాత్రతో విజయవాడకు బయలుదేరారు. మంత్రి తుమ్మల కృషి సహకారంతో సీతారామ ప్రాజెక్టు ద్వారా విడుదలయ్యే గోదావరి నీరు తమ ప్రాంతంలోని పంట పొలాలను సస్యశ్యామలం చేసి ఆర్థికంగా ఎదిగేందుకు కృషిచేసిన తుమ్మల నాగేశ్వరరావుకి తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. వివిఎం బంజర గ్రామంలో కాంగ్రెస్ నాయకులు మంత్రి తుమ్మల అనుచరుడు సూర్యదేవర రవికుమార్ వియ్యం బంజర చేరుకున్న 37 మంది భక్తులకు అల్పాహారం అందించారు. అల్పాహారం అనంతరం పాద యాత్రతో ఇంద్రకీలాద్రిలోని దుర్గాదేవి దర్శనానికి బయలుదేరారు.

# మహిళలకు ఆత్మ ధైర్యంతో ముందుకు పోవాలి..కరామత్

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)



సమాజమంలో జరుగుతున్న అవాంచనీయ సంఘటనలకు కుంగిపోకుండా మనో ధైర్యంతో ముందుకు పోవాలని ఎక్కే.కరామత్ ఆలీ అన్నారు. మండలంలోని లక్ష్మీపురం పాఠశాలలో మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందుగా శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కరామత్ ఆలీ మాట్లాడుతూ...స్వతంత్ర భారతదేశం మహిళలు అన్నిరంగాలలో ముందుండాలని దేశ ప్రథమ పౌరురాలు (రాష్ట్రపతి) ముర్మును ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా స్థానిక అంగన్వాడీ టీచరు చింతపల్లి సువార్త, ఆయ బాణోత్.సుశీల,ఆశ వర్కర్లు బానోత్ శ్రీలత, మూడ్.చిలకమ్మలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దూరి జయరాజు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా శ్రీపాల్ రెడ్డి విజయం సాధించిన సందర్భంగా విజయోత్సవ వేడుకలు

ఖమ్మం, సూర్య(మేజర్ న్యూస్):




ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పి.శ్రీ పాల్ రెడ్డి విజయం సాధించిన సందర్భంగా టి.ఎస్.పి.ఆర్.టి.యు రఘునాథ పాలెం మండల కమిటీ ఆద్వర్యంలో లో సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఈ ఎన్నికలు సంఘమే శరణ్యం లేకుంటే అరణ్యమే అని నిరూపించాయని,సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన వారికి తగిన గుణపాఠం నేర్పాయన్నారు. పిఆర్.టియు ఓట్లు చీలుతాయని గుంట కాడ నక్కలా చూసిన సంఘాలకు తగిన గుణపాఠం నేర్పాయని.మనకు ఏ సమస్య వచ్చిన పి.ఆర్.టి.యు. టి ఎస్ మాత్రమే పరిష్కరిస్తుంది అని అన్నారు .ఖమ్మం వరంగల్ నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన పిఆర్టియుటిఎస్ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయోత్సవ కార్యక్రమ వేడుకలు కేజీబీవీ ఉపాధ్యాయులతో నిర్వహించిన రఘునాథపాలెం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుర్రం కేశవరావు తుమాటి సైదుబాబు మాట్లాడారు. డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు తక్షణం పాత పెన్షన్ వర్తింపు ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధన గురుకుల ఉపాధ్యాయుల కాల నిర్ణయ పట్టిక మార్పు కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేలును తక్షణం అమలు చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిచారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ బాధ్యులు మూర్తి, వినోద్ కుమార్, సుజాత, లత, జ్యోతి, నాగమల్లేశ్వర చారి అశోక్ కుమార్, కోటేశ్వరరావు, సురేష్ కుమార్, సోమ్లా నాయక్ కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం



**కల్లూరు మార్చి07 (సూర్య న్యూస్):** మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం2 వరకు టౌన్1 పరిధిలో ఖమ్మం వెళ్ళేటపుడు రోడ్డుకు కుడి వైపు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, నారాయణపురం లో కూడా ఉదయం 8 గంటల నుండి మధ్యాన్నం2వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారుల సహకరించాలని విద్యుత్ శాఖ అధికారి ఆర్.వెంకట్ ఒక ప్రకటన లో తెలిపారు.

# రైతులకు అందుబాటులో లేని ఏఈఓ

**– సక్రమంగా విధులు నిర్వహించని ఏఈఓపై చర్య తీసుకోవాలి**

**–బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు జాల శీను యాదవ్**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**




మద్దులపల్లి రైతు వేదిక క్లస్టర్ లో అందుబాటులో లేని ఏఈఓ రవికుమార్ తన ఉద్యోగం నిమిత్తం ఏ రోజు కూడా రైతు వేదిక క్లస్టర్ లో అందుబాటులో లేరు ఏదైనా పని ఉంటే తన ఇంటి వద్దకు వచ్చి పని చేయించుకుని వెళ్ళండి నేను ఏమైనా మీ జీతగాడిన అని మీ దగ్గరికి వచ్చి పని చేయడానికి అని రైతులకు సమాధానం చెబుతున్నారు. అధికార పార్టీ వర్గాలు వారు ఏది చెప్తే అదే విధంగా పనిచేస్తానని న్యాయ పరంగా ఉన్న రైతుల పక్షాన నిర్లక్ష్యం వహిస్తూ రైతులు ఏదైనా ప్రభుత్వ పథకాలు సంబంధించి వివరణ కోరినప్పుడు నేను చెప్పను మీరే తెలుసుకోవాలి అని సమాధానం ఇస్తూ బూతులు తిడుతూ బెదిరిస్తున్నారు పని ఉంటే అధికార పార్టీ నాయకులను తీసుకొని వస్తే చేస్తా అని చెప్తున్నారు ఏ పనైనా డబ్బులు ఇవ్వకుంటే పని జరగదని డబ్బులు అంటున్నారు ఏదైనా ప్రభుత్వ పదకాలు సంబంధించి వివరణ కోరి నప్పుడు నేను చెప్పను అని సమా ధానం ఇస్తున్నారు. ఏవో గారికి జెడి గారికి తప్పుడు నివేదకును సమర్పిస్తున్నారు. అకాల వర్షాలతో నష్టపోయినటువంటి రైతులకు నష్ట పరిహారం అందకపోవడానికి కారణం ఏఈఓ తప్పుడు నివేద సమ ర్పించడం వలన అందలేదు ఏయ్ ఓ పై చర్య తీసుకొని యెడల ఉన్నతా ధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు

## 20న రూరల్ మండలం తాసిల్దార్ కార్యాలయం ముందు

# ధర్నాను జయప్రదం చేయండి: సిపిఎం




**ఖమ్మం రూరల్ సూర్య న్యూస్ :**

7:మండల కేంద్రంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపునిచ్చారు ఈరోజు పార్టీ మండల కమిటీ సమావేశం వరంగల్ క్రాస్ రోడ్ తమ్మినేని సుబ్బయ్య భవన్లో మండల కమిటీ సభ్యులు చామ కూరి రవీందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న బండి రమేష్ మాట్లాడుతూ మోడీ అధికారంలోకి రావడానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని రైతుల ధరకు కనీస మద్దతు ధర ఇస్తామని ప్రజలను మోసం చేసిన మోడీ అధికారంలోకి వచ్చి ఉద్యోగాలు ఇవ్వకపోగా భారతదేశాన్ని కార్పొరేట్ శక్తులకు అంటగట్టారని ఆయన విమర్శించారు రైతుల పంటకు కనీస మద్దతు ధర రైతు ఆదాయం రెట్టింపు అంటూ హామీలు గుర్తించి నేడు రైతులు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని పేదలకు ఉపాధి చూపే ఈజీఎస్ పనులకు బడ్జెట్లో కేటాయించవలసినవి తగ్గించి ఉపాధి హామీని నిర్వీర్యం చేసేందుకు ఆయన ప్రయత్నం చేస్తున్నా రని విమర్శించారు పేదల ప్రజా సంక్షేమాన్ని మరిచి ప్రజల మధ్య చిచ్చు పెట్టి పబ్బం గడుపుకోవటం రివాజ్ గా మారిందని ఆయన ఎద్దేవా చేశారు గ్రామాలలో రైతు భరోసా అమలు గందరగోళంగా మారిందని నిన్నటి వరకు రెండు మూడు ఎకరాల లోపు రైతుబంధు వేస్తున్నారని రైతులు అప్పుల పాలై బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు గ్రామాలలో జాబ్ కార్డులు వందల సంఖ్యలో ఉంటే కేవలం గ్రామానికి 15 నుండి 25 మందిని ఎంపిక చేస్తున్నారని ఇది సరైన విధానం కాదని అన్నారు అదేవిధంగా నిరుపేదలైన వ్యవసాయ కూలీలు గ్రామ పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వెంటనే ప్రభుత్వం 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని అర్హత కలిగిన వారందరికీ రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని మహిళలకు 2500 పథకం అమలు చేయాలని ఉద్దాప వితంతు వికలాంగుల పెన్షన్లు పెంచిన వాటిని వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బండి రమేష్ డిమాండ్ చేశారు అధికారంలోకి వచ్చి సంవత్సరం పైన అవుతున్న ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను ఈనాటికి అమలు చేయకపోవడం విచారించ దగ్గ విషయం అని అన్నారు ఈనెల 20న స్థానిక సమస్యలపై గ్రామాలలో సర్వే చేసి వచ్చిన సమస్యల ఆధారంగా మార్చి 20న ఖమ్మం రూరల్ మండలం ఎమ్మార్వో కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రకటించారు ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి ఊరడి సుదర్శన్ రెడ్డి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్ పార్టీ మండల నాయకులు పొన్నెకంటి సంగయ్య తోట పెద్ద వెంకటరెడ్డి ప్రతాప నేని వెంకటేశ్వర్లు నందిగామ కృష్ణ వేమన ఉపేందర్ పెండ్యాల సుమతి ఎస్.కె రంజాన్ మడిపల్లి వెంకన్న వడ్లమూడి నాగేశ్వరరావు భూక్య నాగేశ్వరరావు కొప్పుల ఉపేందర్ ఏటుకూరి ప్రసాద్ పెంట్యాల నాగేశ్వరరావు ధనియాకుల రామయ్య వట్టికూటి నరేష్ భూక్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావంతో ముందు సాగాలి

**–: మల్లి బాబు యాదవ్, –అమ్మ భగవాన్ జన్మదిన వేడుకల సందర్భంగా కొమ్మినేపల్లి లో పేదలకు అన్నదానం, దుస్తుల పంపిణీ**



**కామేపల్లిసూర్య మేజర్ న్యూస్** –ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావాలతో ముందు సాగాలని పేద ప్రజలకు సేవ చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసిబి డైరెక్టర్ మేక ల మల్లిబాబు యాదవ్ అన్నారు.అమ్మ భగవాన్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం మండలం లోని కొమ్మినేపల్లి గ్రామం లో ఖమ్మం జిల్లా అమ్మ భగవాన్ ల డీవోటీ రత్నాదేవి,బానోతు నరసింహానాయక్బికస్తూరీబాయి ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం నిర్వహించారు. బట్టలు, బియ్యం పంపిణీ చేశారు. అంతకు ముందు అమ్మ భగవాన్ కు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక జ్ఞానం అలవర్చుకోవాలని తమ తల్లిదండ్రులను ప్రేమించాలని సూచించారు. ప్రజలకు సేవ చేస్తే భగవంతుడు అన్ని పనుల్లో అండగా ఉంటాడని అన్నారు.ప్రతి పనిని ప్రారంభించే ముందు భగవంతుడిని స్మరించి ఆ సంకల్ప బలంతో ముందు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దంపతులు బానోత్ నరసింహ నాయక్ కస్తూరి బాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల మల్లికార్జునరావు, చల్లా మల్లయ్య, మేకపోతుల మహేష్, శీలం పుల్లయ్య, జన్నారపు లింగయ్య, కొమ్మినేని వెంకటేశ్వర్లు, బండి ఎల్లయ్య జలగం శ్రీను, పల్లె ఉపేందర్, జక్కంపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ డైరీ క్యాలెండర్ ఆవిష్కరించిన:- బిఆర్ఎస్ నాయకులు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మండల పరిధిలోని అష్టగుర్తి గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం వద్ద టిఆర్ఎస్ పార్టీ డైరీ క్యాలెండర్ ను మండల పట్టణఅధ్యక్షులు బానాలా వెంకటేశ్వరావు మద్దెల రవి ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థలు ఎన్నికలే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ సైనికుడు ఎలా పనిచేయాలని పార్టీ అభివృద్ధికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు కామినేని శ్రీనివాసరావు మోటపూతుల సురేష్ కారుకొండ బోస్ గుజ్జర్లపూడి దేవరాజ్ అప్పం సురేష్ తోటకూర వీరబాబు యాదవ్ అయినాల కనకరత్నం నల్లగొండ నాని కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించగలరు

-గురుకుల డిగ్రీ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ యం. సునీత, సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి

-గురుకుల డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

-కళాశాలలో రోజువారీ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులుగా పని చేస్తున్న మహిళలకు శాలువాలతో ఘన సన్మానం



ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్): మహిళలు అన్ని రంగాలలో రాణించగలరని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ యం. సునీత, సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి లు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో కొన్ని సంవత్సరాలుగా రోజువారీ కూలీలుగా, పారిశుద్ధ్య కార్మికులుగా పని చేస్తున్న పేద మహిళలను శాలువాలతో ఘనంగా సత్కరించి మహిళలంతా సమానులే అని చాటి చెప్పారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థినులు ఎంతో అలరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు గొప్ప గొప్ప విజయాలు సాధించినటువంటి సావిత్రిబాయి పూలే, రమాబాయి అంబేద్కర్, మదర్ థెరిస్సా, ఝాన్సీ రుద్రమదేవి, చాకలి ఐలమ్మ ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము తదితర మహిళల విజయాల గురించి గొప్పగా తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ... ఎన్ని కష్టాలు ఎదురైనా ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహిళలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. కళాశాలలో కోలాహలంగా మహిళా దినోత్సవ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరుకి చేరిన గోదావరి నీళ్లు

-నియోజకవర్గంలో పరవళ్లు

-81,819 ఎకరాల ఆయకట్టుకు అందనున్న సాగునీరు

-గోదావరి కృష్ణా జలాల కలయిక దగ్గర రైతుల సందడి

-ప్రత్యేక పూజలతో కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే రాగమయి







కల్లూరు మార్చి 7(సూర్య న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టుదలతో ఆయన జీవితకాల స్వప్నం సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయడంతో ఖమ్మం జిల్లా రైతుల ఆనందానికి అవధులు లేవని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి అన్నారు. శుక్రవార ం సత్తుపల్లి నియోజకవర్గంలో కల్లూరు మండలం కప్పల బంధం గ్రామానికి ఆనుకొని ఉన్న నాగార్జున సాగర్ కాలువ రెగ్యులేటర్ వద్ద సీతారామ ప్రాజెక్ట్ ద్వారా కృష్ణ, గోదావరి జలాలు కలిసే చోట ప్రత్యేక పూజా కార్యక్రమంతో గోదా వరి జలాలకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల రైతుల కల నెరవేరిందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా నాగార్జునసాగర్ కాలువకు గోదావరి నీటిని తరలించడం సత్తుపల్లి నియోజకవర్గంలోని వేంసూరు,పెనుబల్లి ,కల్లూరు ,తల్లాడ, మధిర ప్రాంతాలలోని రైతులు పంటలకు నీటి ఎద్దడి ఆటంకం కలగదని అన్నారు.సీతారామ ప్రాజెక్టు ద్వారా సత్తుపల్లి నియోజకవర్గంలో ఆయకట్టు 81,819ఎకరాలు సాగునీరు అందుతుందని తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు 21వ ప్రధాన బ్రాంచ్ కాలువ కి మీ 55. 000నుండి 101.360,వేంసూరు, పెనుబల్లి మండలాల ఆయకట్టు కింద 5733 ఎకరాలు,కల్లూరు, తల్లాడ ఆయకట్టు కింద 19159 ఎకరాలు,మధిర బ్రాంచ్ కాలువ 0.000 కిమీ నుండి 22.750 వరకు ఆయకట్టు వ్యవసాయం భూమి కల్లూరు మరియు తల్లాడ మండలాలు కింద సాగు భూమి 31069 ఎకరాలు కు గోదావరి జలాలు అందుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కల్లూరు మండల తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎన్ ఎస్ పి ఈ.ఈ లక్ష్మి నారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు,లక్కినేని కృష్ణా,కొండపల్లి శ్రీమన్నారాయణ,ఏనుగు సత్యం బాబు, మట్టా రామకృష్ణ, యాసా శ్రీకాంత్,మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ పి రాపల్లి మేజర్ కాలువ చివరి భూములను పరిశీలించిన అధికారులు



వైరాసూర్యమేజర్ న్యూస్::- ఎన్ ఎస్ పి రాపల్లి మేజర్ ఆయకట్టు పరిధిలో ఉన్న అష్ట గుర్తి , గొల్లెన పాడు , వల్లాపురం గ్రామాలలో సాగు చేసిన మొక్క జొన్న ఇతర ఆరు తడి పంటలకు నీటి గండం ఏర్పడింది. శుక్రవారం వైరా తహసీల్దార్ కె వి శ్రీనివాసరావు, వ్యవసాయాధికారి మయాన్ మాంజుఖాన్ లు అష్టగుర్తి గ్రామం వెళ్లి నీళ్లు లేక వడ బడి పోతున్న మొక్క జొన్న ఇతర ఆరు తడి పంటలను పరిశీలించారు. ఆ గ్రామ రైతులతో మాట్లాడారు. గత శనివారం వరకు నీరు విడుదల చేసారని , కాని ఎండల తీవ్రతకు మొక్క జొన్న పంటకు తక్షణం నీరు అవసరమని ,ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా రైతులకు తీవ్ర నష్టం కలుగు తుందని అధికారులకు వివరించారు. తహసీల్దార్ శ్రీనివాసరావు వైరా నీటి పారుదల శాఖ డి ఈ శ్రీనివాసరావు తో ఫోన్ లో మాట్లాడి శనివారం వైరా ప్రాజెక్ట్ నీటిని విడుదల చేయించేందుకు ఒప్పించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ శనివారం ఎట్టిపరిస్థితుల్లో నీళ్ళు వస్తాయని అందువలన ఎవరూ ఆందోళన చెందవద్దని తెలిపారు. మరల ఒకసారి వచ్చి పంట పొలాలను పరిశీలిస్తామని రైతులకు తెలిపారు.

## మధిరలో పర్యటించిన ఎంపీ రామసహాయం





మధిర సూర్య మేజర్ న్యూస్ ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలో వేంచేసి ఉన్న కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాలు జరపటానికి నిర్మించిన వకుళా మాత స్టేడియం ( శ్రీ వారి కళ్యాణ మండపం ) శిఖర ప్రతిష్ఠ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి కార్యక్రమంలో పాల్గొనటానికి వచ్చిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం మధిర లో పర్యటించారు. ముందుగా ఇటీవల కె.వి.ఆర్ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ సేవలను ప్రజలకు అందుబాటులో తెచ్చినందుకుగాను డా.కోట రాంబాబు ని అభినందించారు.అనంతరం మధిర ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన రైల్వే గేటు అండర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు ప్రతిపాదనలను పరిశీలించారు. మధిర లో ఇంతకముందు నిలిపిన రైళ్ళను మళ్ళీ పునరుద్ధరించాలని మధిరలో ఆగని కొన్ని సూపర్ ఫాస్ట్ రైళ్ళను నిలిపేలా చూడాలన్న ప్రజల కోరికకు ఆయన సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, డీసీసీ డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, యన్నం కోటేశ్వరరావు, సత్యం బాబు, కర్నాటి రామారావు, యఙ్ఞగుంట రమేష్, చావలి రామరాజు, సంగయ్య, తదితరులు పాల్గొన్నారు......

## మహిళలకు ఆత్మ ధైర్యం అవసరం

– మండల యూత్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తేళ్ళూరి ప్రత్యూష



కల్లూరు మార్చి 7 (సూర్య న్యూస్) సమాజంలో జరుగుతున్న అవాంఛనీయ సంఘటనలకు కృంగిపోకుండా మనో ధైర్యంతో ఎదుర్కొనే తత్వం అలవర్చు కోవాలని అందరూ ఆత్మ ధైర్యం కలిగి ఉం డాలని యూత్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షు రాలు తేళ్ళూరి ప్రత్యూష అన్నారు. ఈ సం దర్భంగా ఆమె మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలి పారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ను ఆదర్శంగా తీసుకొని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచిం చారు. డాక్టర్ గా, వైద్య వృత్తిలోనూ ,రాజకీయ వేత్తగా, గృహిణిగా సమన్వయంతో పనిచేస్తున్న విధానం మహిళలకు ఆదర్శం అన్నారు.

## ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్‌లో వి.వి.విద్యాలయం విద్యార్థుల ప్రతిభ




సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ వారు నిర్వహించిన పలు పోటీ పరీక్షల్లో పాల్గొని వి.వి. విద్యాలయం స్కూల్ విద్యార్థులు 4వ తరగతి చదువుతున్న ఎ. దాక్షాయని జి. కె. పరీక్షల్లో 47/50 మార్కులతో స్టేట్ టాపర్ గాను 7వ తరగతి చదువుతున్న ఆర్. హాసిని 41/50 మార్కులతో పెయింటింగ్ డిగ్రీ డిస్ట్రిక్ట్ టాపర్ గాను నిలిచారు. ప్రముఖ కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ బి వి సత్య నగేష్ ,ఘర్షణ శ్రీనివాస్ , ( తెలుగు సినీ ఆర్టిస్ట్ ) చేతుల మీదుగా వీరికి అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ వారు వి. వి. విద్యాలయం ప్రిన్సిపాల్ గారైన గోరింట్ల వంశీ కృష్ణ కి బెస్ట్ ప్రిన్సిపాల్ గా అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం పురస్కరించుకొని కరెస్పాండెంట్ ఒగ్గు భగవాన్ రెడ్డి ప్రిన్సిపల్ వంశీ ని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

## మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదానం





వైరాసూర్యమేజర్ న్యూస్::- మార్పు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు దంపతుల 26వ వివాహ వార్షికోత్సవ వేడుకలను వృద్ధ ఆశ్రమం నందు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వైరా మండలం గొల్లపూడి గ్రామం వృద్ధుల విశ్వస వసతి గృహంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ వృద్ధులు మన వారసత్వ సంపదని, తల్లితండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటి నుంచే వృద్ధులను గౌరవించటం, ఆదరించడం నేర్పాలని సూచించారు. సామాజిక బాధ్యతతో సేవా గుణం కలిగి ఉండాలని, మానవత్వంతో జీవించడానికి ప్రయత్నం చేయాలని, నిరాశ్రయులైన వృద్ధులకు చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహనరావు, గొల్లపూడి వృద్ధుల విశ్వాస వసతి గృహము ఇంచార్జీ పాల్, జ్యోతి, లక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 08 మార్చి 2025

# 2030 నాటికి లింగ సమానత్వాన్ని సాధించాలి

## –సిడబ్ల్యుసి చైర్ పర్సన్ భారతరాణి

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఐక్యరాజ్యసమితి పిలుపునిచ్చిన లింగ సమానత్వం– 2030 నాటికి నిజం చేయాలంటే మనమందరం ఐక్యంగా కృషి చేయాలని బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ శ్రీమతి భారతరాణి మహిళా లోకానికి పిలుపునిచ్చారు అంతర్జాతీయ మహిళల దినోత్సవం (మార్చి,8) సందర్భంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ( ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో స్థానిక టేకులపల్లి లోని గల మహిళా ప్రాంగణం నందు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జెండర్ ఈక్వాలిటీ స్ట్రాటజీ 2022 2025 పేరుతో ఐక్యరాజ్యసమితి రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక క్రింది క్షేత్రస్థాయి వరకు చేరినప్పుడే మహిళా సాధికారత లింగ సమానత్వం అనే లక్ష్యాలు నెరవేరుతాయి అన్నారు ఇప్పటికీ నాయకత్వంలో మహిళల కొరత ఉందని అన్నారు పార్లమెంట్ స్థానిక సంస్థలు మేనేజ్మెంట్ పదవుల్లో కేవలం 27 నుంచి 36 శాతం మాత్రమే ఉండడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు పేదరికం పని ప్రాంతం వివక్షత అసమానతలు అసమతుల్యత సామాజిక కట్టుబాట్లు సాంస్కృతిక ఆచారాలు విద్యా ఆరోగ్యం ఆహార భద్రత గృహహింస వీటికి తోడుగా నిధుల కొరత ఆడపిల్లలు మహిళల కోసం అమలు చేయని చట్టాలు ఇవన్నీ కూడా ప్రతిబంధకాలుగా మారాయని వీటన్నిటిని అధిగమించి 20 30 లక్ష్యాలను చేరుకోవడానికి సమిష్టి కృషి నిధుల పెంపుదల అవసరం ఎంతైనా ఉంది అని ఈ ప్రయాణంలో ప్రతి ఒక్కరు కలిసి అడుగు ముందుకు వేయాలని పిలుపునిచ్చారు మహిళా ప్రాంగణాధికారి వేల్పుల విజేత మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన మహిళా ప్రాంగణం నందు మహిళల కోసం యువతల కోసం అనేక రకాల కార్యక్రమాలను ట్రైనింగ్ ప్రోగ్రాములు ఏర్పాటు చేసి తమ కాళ్ళ మీద తాము నిలబడేలా చేయూతనందిస్తూ ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తున్నట్లు తెలిపారు వీలు కుదిరినప్పుడల్లా ఇటువంటి అవగాహన కార్యక్రమాలు లింగ సమానత్వం గురించి స్త్రీ సాధికారిక స్త్రీ కోసం పాటుపడిన మహిళా మణులను ఎందరినో స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో రాణించి



పదవులకి ఆదర్శంగా నిలిచేలా స్ఫూర్తినిస్తున్నట్లు తెలిపారు పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు నరసింహారావు మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్ ద్వారా మహిళా సహాయ కేంద్రాలు షీ టీమ్స్ భరోసా డయల్ 100 ల ద్వారా నిరంతరం రక్షణ కల్పిస్తూ మేమున్నాం అనే భరోసాని ఇస్తున్నట్లు తెలిపారు

సెల్ ఫోన్ వినియోగించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని గృహహింస కూడా అక్రమ రవాణాకు ఒక కారణంగా మారుతుందని తెలిపారు అక్రమ రవాణా దారులు మహిళలు చిన్నపిల్లలు యువతను లక్ష్యంగా చేసుకొని అనేక రకాలుగా ప్రలోభాలు పెట్టి వారి జీవితాలను చిన్నాభిన్నం చేయడానికి ప్రయత్నిస్తారని , తెలిసిన, తెలియని వ్యక్తుల పట్ల కూడా అప్రమత్తంగా ఉండి జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు ఎయిడ్ సంస్థ కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ మనదేశంలో ప్రతి రెండు నిమిషాలకు ఒక బాల్య వివాహం జరుగుతుందని 2030 కల్లా బాల్య వివాహ ముక్త భారత్ లక్ష్యంగా జిల్లాలో అనుబంధ శాఖ అధికారుల సహాయ సహాయ సహకారాలతో నిరంతరం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు . బాల్య వివాహాలను రూపుమాపినప్పుడే స్త్రీ సాధికారిక ,లింగ సమానత్వం సాధ్యమవుతుందని అన్నారుబాలలకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు ఫోన్ చేసి సహాయం పొందాలని తెలిపారు అనంతరం మహిళా సాధికారతకు సంబంధించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ గోడ పత్రికను అతిథులు అందరి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్స్ కే శ్రీనివాస్ వి రాజేష్ టీం సభ్యులు మాధవి రాందాస్ కుటుంబరావు మహిళా ప్రాంగణం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు - మాజీ ఎంపీ నామ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**




అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మహిళా సోదరీమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, కుటుంబం నుండి సమాజం వరకు ప్రతి రంగంలో వారు తమ ప్రతిభను చాటుకుంటూ ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని అన్నారు. మహిళా సాధికారతకు విద్య, ఆర్థిక స్వావలంబన ముఖ్యమైనవి అని నామ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలు ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో అద్భుత విజయాలు సాధిస్తూ పురుషులతో సమానంగా ముందుకు సాగుతున్నారని, వారి ప్రగతికి సహకరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నామ తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మహిళల అభివృద్ధికి అనేక కార్యక్రమాలను అమలు చేసారని షీ టీమ్స్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, బతుకమ్మ చీరెలు, ఒంటరి మహిళలకు ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్టు, కళ్యాణ లక్ష్మీ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత నాటి సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. మహిళా వ్యాపార వృద్ధికి వడ్డీ లేని రుణాలు వంటి పథ కాలు రాష్ట్రంలో మహిళల స్థాయిని పెంచాయని తెలిపారు. 17వ లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం పార్లమెం ట్‌లోనూ, బయటా బిఆర్ఎస్ ఎంపీలు పోరాడిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం మహిళలు వ్యాపారం, క్రీడలు, పరిశోధనలు, రాజకీయాలు, సైన్యం వంటి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తూ తమ అసమాన ప్రతిభను ప్రదర్శిస్తున్నారని అన్నారు. సమాజంలో లింగసమానత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మహిళలపై అణచివేత, వివక్ష రహిత సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వాలు, ప్రజాసంఘాలు, సామాజిక కార్యకర్తలు మరింతగా ముందుకు రావాలన్నారు. తెలంగాణలోని ప్రతి మహిళ బలంగా, ఆత్మవిశ్వాసంతో ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని, వారి శ్రమ, త్యాగం, నిబద్ధత సమాజ ప్రగతికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో, సమాన హక్కులను అందించడంలో సమాజం ముందుండాలని, అందరూ కలిసి మహిళా శక్తిని గౌరవించాల్సిన అవసరం ఉందని, మహిళలు అన్నిరంగాలో రాణించినప్పుడే దేశం మరింత పురోభివృద్ధి సాదిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు మరొక్కసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు అన్ని రంగాల్లో విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నానని నామ నాగేశ్వరరావు తెలిపారు.

# మాదిగల ఆత్మగౌరవ డప్పు ప్రదర్శన ర్యాలీ

## – పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు తిరుమలాయపాలెం కేంద్రంగా మాదిగల ఆత్మగౌరవ డప్పు ప్రదర్శన ర్యాలీ

## –డప్పు మహా ప్రదర్శన ర్యాలీ అనంతరం అంబేద్కర్ విగ్రహం ముందు సభ

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



ఎస్సీ వర్గీకరణ చేసే వరకు అప్రమత్తంగా ఉందాం అందరికీ న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసేంత వరకు మాదిగ జాతి అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లోకి వెళ్లి అన్ని విషయాలను వివరించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు తిరుమలయపాలెం ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గోవింద సురేష్ ఆధ్వర్యంలో మహా ర్యాలీ.... కొనసాగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ మాజీ అధికార ప్రతినిధి చింతిరాల నాగభూషణం మాదిగ మాట్లాడుతూ.. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై ఏర్పాటుచేసిన ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ గారు అందించిన నివేదికలో తప్పులు తడకలతో ఉన్నందున తక్షణమే సవరణలు చేసి మాదిగ ఉపకులాలకు 11% రిజర్వేషన్ ఫలాలను అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. మాదిగల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ గ్రూపులుగా కాకుండా ఎ బి సి డి లుగా వర్గీకరించి జనాభా దామాషా ప్రకారం మాదిగ ఉపకులాలతో, 58 కులాలకు న్యాయం జరగాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ కులం ఎమ్మెల్యేలుగా ఉన్న మాదిగలకు తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్లో తక్షణమే మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రముఖ కళాకారులు కొమ్ము రమేష్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్ము భూపాలం గొర్రెపాటి దర్గయ్య మల్లన్న గుగ్గిళ్ళ శేఖర్ గుగ్గిళ్ళ గోపి కన్న కంటి నాగయ్య ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల , మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాగమయి ఏఎంసి చైర్మన్ భాగం నీరజ లకు ఘన సన్మానం

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 7 :**



పట్టణంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల గ్రామ దీపికలు వేము నాగమణి ఆధ్వర్యంలో సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజ ప్రభాకర చౌదరిలకు శాలువాలతో ఘనంగా సమర్ధించారు మహిళా దినోత్సవంను పురస్కరించుకుని ముందస్తుగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ దీపికల సంఘం తరపున పై విధంగా వారికి గ్రామ దీపికల సంఘం ఏఐటియుసి మండల మహిళా అధ్యక్షురాలు వేము నాగమణి కుమారి మోదుగురాని నేలవేణి కృష్ణవేణి ఎస్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో వ్యక్తి మృత్తి

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 7 :**



పట్టణం మధిర రోడ్డులో నివాసం ఉంటున్న ఇమ్మడిశెట్టి మురళీకృష్ణ శుక్రవారం ఉదయం సుమారుగా 8 గంటల సమయంలో అప్పుల బాధ తాళ లేక భరించలేక జీవితం పై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటిముందు రేకుల షెడ్డు పైపుకు చీరతో ఉరివేసుకొని మృతి చెందినట్లు తన సతీమణి ఇమ్మడిశెట్టి కోటేశ్వరి కల్లూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయటం జరిగిందని అట్టి విషయంపై ఎస్సై డి హరిత కేసు నమోదు చేసి నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దట్ ఇస్ డా:రాగమయి దయానంద్

## -భర్త ఆశయం కోసం భార్య
## -ఎంబిబిఎస్ నుండి ఎమ్మెల్యేగా విద్యావంతురాలే పాలకురాలై

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

సమాజంలో నిజమైన భాగస్వామి తన భర్త కెరీర్, కలల్ని ఆశయాలను గౌరవిస్తుంది. అండగా నిలుస్తుంది. అప్పుడే ఆ జంట అందరికీ ఆదర్శ ప్రాయం అవుతుంది.అటువంటి బంధమే డాక్టర్ రాగమయి దయానంద్ లది.తమ కుటుంబం పై ప్రేమ అనురాగాలు చూపించే నియోజకవర్గ ప్రజలకు ఏదైనా మంచి చేయాలనే దయానంద్ విజయకుమార్ కొంత మంది రాజకీయ ప్రత్యర్థులు అడ్డుకోవటానికి ప్రయత్నం చేశారు.ఆయన ఆశ స్వచ్ఛంద సంస్థ ద్వారా చేసే సేవా కార్యక్రమాలకు సైతం పేద ప్రజలు హాజరు అవ్వకుండా ఆంక్షలు విధించి సున్నానందం పొందారు .ఎవరైనా హాజరైతే రాజకీయ ఒత్తిళ్లతో ఇబ్బందులకు గురి చేశారు.ఓ టీవీ ఛానల్ నిర్వహించిన బహిరంగ చర్చ వేదికలో వ్యక్తిగత దూషణతో అవహేళన చేశారు.అయినా దయానంద్ ఎక్కడ ఆయన సేవా కార్యక్రమాలకు వెనకడుగు వేయలేదు.ఆర్థికంగా నష్టపోయిన తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి తన వెంట నడిచిన నలుగురితోనే ప్రయాణం సాగించాడు.ఒకవైపు బలమైన రాజకీయ ప్రత్యర్థుల ఎత్తులు, మరోవైపు ఆర్థిక భారం.. అయినా దయానంద్ విజయ్ కుమార్ భార్య రాగమయి దయానంద్ భర్త ఆశయానికి అడ్డు చెప్పలేదు.అండగా నిలిచింది. రాజకీయ ప్రత్యర్థుల ఎత్తులతో తన భర్త ఆశయానికి అడ్డుకట్ట పడుతు ందని భావించి తానే స్వయంగా రంగంలోకి దిగింది.బలమైన రాజకీయ ప్రత్యర్థిని మట్టి కరిపించింది.చరిత్రను తిరగ రాసింది.ప్రజాస్వామ్యంలో బుల్లెట్ కంటే బ్యాలెట్ గొప్పదని నిరూపించారు సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు.ఓటుకు నోటును ప్రయోగించిన,పారిశ్రామికవేత్తలు ప్రలోభాలకు గురిచేసిన ఎన్నో ఏళ్లుగా సేవ చేస్తూ తమనే నమ్ముకున్న కుటుంబాన్ని గెలిపించుకున్నారు.ఆశయంతో ఉన్నవారికి అధికారం అప్పజెప్పితే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపెడతారు అన్న మాటను సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు నమ్మి చేయి చేయి కలిపి చేతి గుర్తును గద్దెనెక్కించారు.కష్టమొస్తే ఎవరికీ చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నుంచి నేరుగా వెళ్లి తమ గోడును చెప్పుకునే స్వేచ్ఛకు అండగా నిలిచారు.మేము పాలకులం కాదు ప్రజా సేవకులము అని లక్షలాదిమంది ప్రజల హర్షధ్వానాల మధ్య బాధ్యతలు చేపట్టిన రాగమయి దయానంద్ కొత్త ఆశయాలకు అనుగుణంగా అడుగులు వేస్తుంది.అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుంది.ఆమె చెప్పిన విధంగానే ఒక్కరోజు కూడా విరామం లేకుండా నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ముందుకు సాగుతున్నారు.ప్రజాసేవే లక్ష్యంగా జీవనం సాగిస్తున్న భర్త దయానంద్ ఆశయాలకు అనుగుణంగా ఆశయ సాధకురాలై గృహిణిగా మహిళల మనసుల్లో పదిలమైన స్థానాన్ని ఏర్పరచుకుంది.ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన తొలి అసెంబ్లీ సమావేశాలలోనే సింగరేణి సమస్యలపై గళమెత్తింది.తొలిసారి ప్రసంగంలోనే నియోజకవర్గము నుంచి ప్రాతినిధ్యం వహించిన రాజకీయ హేమాహెమిలు చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తూ అందరి మన్నలను పొందింది.ఇచ్చిన మాటకు అనుగుణంగా సింగరేణిలో లోకల్ యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం కల్పించడమే కాకుండా నిర్వాసితులకు ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని గర్జించి నిరుద్యోగుల మోములో ఆనందాన్ని






నింపింది.సింగరేణి నిధులు నియోజకవర్గ అభివృద్ధికి మాత్రమే కేటాయించాలని,త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని,విద్యావంతురాలిగా ఏమాత్రం సమయం కుదిరిన పాఠశాలలను తనిఖీ చేస్తూ బావి భారత పౌరులకు విద్య యొక్క గొప్పతనాన్ని వివరిస్తుంది. పాఠశాలలో ఉన్న మౌలిక వసుతులను పరిశీలిస్తుంది. ఎంత బిజీ షెడ్యూల్ ఉన్న అనారోగ్యంతో తన చెంతకు వచ్చిన రోగులకు వైద్యం అందించడమే కాకుండా అవసరమైతే సర్జరీలు కూడా చేస్తూ నియోజకవర్గ ప్రజల మన్నలను పొందుతుంది.తన పాలనలో నియోజకవర్గ అభివృద్ధికి వందల కోట్ల రూపాయలను తీసుకువచ్చి విద్యావంతురాలే పాలకురాలైతే ఏ విధంగా ఉంటుందో రాజకీయ ప్రత్యర్థులకు రుచి చూపిస్తూ శభాష్ అనిపించు కుంటుంది. ఆడది అబల కాదు సబల అని నిరూపిస్తుంది.నేడు సమా జంలో ఎంతోమంది మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్న శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానందుకు "నేటి దినపత్రిక సూర్య" తరఫున అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

# హలో పద్మశాలి ఛలో హైద్రాబాద్

## - పద్మశాలి మహాసభలు విజయవంతం చేయండి.
## - తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

9/3/2025 ఆదివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ & 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలు జరుగుతు న్నాయని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ముఖ్యమంత్రి గౌరవ నీయులు రేవంత్ రెడ్డి , జౌళి మరియు వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు , శ్రీమతి కొండా సురేఖ , పొన్నం ప్రభాకర్ లు హాజరవుతారని కావున పద్మశాలి కుల బాంధవులందరూ ఈ మహా



సభలు కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ సంఖ్యలో పాల్గొని పద్మశాలిల ఐక్యత , సత్తా చాటాలని తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ కమర్తపు మురళి పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో చిలకమర్రి శ్రీనివాస్ బాబు , పెండెం జనార్ధన్ , బండారు శీను , రచ్చ శ్రీను , పులిపాటి సంపత్ , తాటి శీను , చందా వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి కి ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ వారి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు









**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

త్రివేణి పాఠశాల అత్యున్నత విద్య ప్రమాణాలతో నిర్దిష్టమైన ప్రణాళికలతో విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దడంలో మార్గ నిర్దేశకులుగా సుశిక్షితులైన అధ్యాపక బృందంతో రాణించినందుకుగాను ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఎంపికలో అత్యంత ప్రతిష్టాత్మకమైన indian brilliant olympiad (IBO) వారు 2024-2025 విద్యా సంవత్సరానికి గాను school of excellence awardతో త్రివేణి అధ్యాపక బృందమును సముచితంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నాయుడు సత్యనారాయణ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియు అతిరథులు చేతుల మీదుగా బహుమతి ప్రధానో త్సవం నిర్వహించారు. ఇదే కార్యక్రమంలో ఇండియన్ బ్రిలియంట్ ఒలం పియాడ్ సంస్థ నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో మ్యాథ్స్ సైన్స్ విభాగాల్లో త్రివేణి విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు మ్యాథ్స్ ఒలింపియాడ్ లో ఏ.నందన్ మరియు సైన్స్ ఒలింపియాడ్ లో టి.డింపు డిస్ట్రిక్ట్ మెరిట్ అవార్డులను చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో ముఖ్య అతిధుల చేతుల మీదుగా గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి పాఠశాల విద్యార్థులు మరిన్ని పోటీ పరీక్షల్లో పాల్గొని అవార్డులను పొందాలని తద్వారా తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన

## -మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ముజ్జుగూడెం లో పలు కుటుంబాలను పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న నజీర్ ను పరామర్శించి...ఆరోగ్య యోగ క్షేమం గురించి అడిగి తెలు సుకున్నారు. అదే విధంగా అనారోగ్యంతో భాదపడుతున్న నూకల కోటేష్ ను పరామర్శించారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య. డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి,నాచేపల్లి సోసైటీ అధ్యక్షులు కోటి సైదారెడ్డి,తన్నీరు సత్యనారాయణ.మరికంటి రేణుబాబు,కమదన ప్రవీణ్, చిర్రా ముక్కంటి,మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండలం లోని కొత్తకొత్తూరు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లు ను కొట్టటం కోసం సరఫరా ను నిలిపివేస్తున్నట్లు నేలకొండపల్లి ఏఈ కె.రామారావు ఒక ప్రకటన లో పేర్కొన్నారు.మండలం లోని కొత్తకొత్తూరు, పాత కొతూరు,తిరుమాలపురం, అనంతనగర్, బోదులబండ, రామచంద్రాపురం, కోరట్లగూడెం గ్రామాలలో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా ను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.కావునా వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని కోరారు.

# మహిళల ముందడుగుతోనే సమానత్వం సాధికారత

## –బి డాక్టర్ స్వర్ణ కుమారి , ఏవో తారా దేవి





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
మహిళల ముందడుగుతూనే సమాజంలో మహిళలకు సమానత్వంతో పాటు వారి సాధికారత మవుతుందని ప్రముఖ స్త్రీ , ప్రసూతి వైద్య నిపుణురాలు స్వర్ణ కుమారి , కామేపల్లి అగ్రికల్చర్ ఏవో తారా దేవి అన్నారు. శుక్రవారం స్థానిక హెూటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాలులో వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా" రాజ్యాంగం బి బహుజన మహిళలు సాధికారత" అంశంపై జరిగిన సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. తొలుత తారా దేవి మాట్లాడుతూ మహిళలు అటే చిన్న చూపుగా భావించే సమాజంలో మనం అధైర్య పడకుండా ముందుకు సాగాలని సూచించారు. స్త్రీల ఉన్నతి తోనే సమాజం కూడా ఎదుగుతుందన్నారు. మనం నిర్ణయించుకున్న బాటలో మన ముందుకు సాగినప్పుడే మనకు సమానత్వం , సాధికారత లభ్యమవుతుందన్నారు. డాక్టర్ స్వర్ణ కుమారి మాట్లాడుతూ ఎలాంటి కష్టానికి నష్టానికి కుంగిపోకుండా ముందుకు సాగాలని , మహిళలలో అత్యధిక సంఖ్యలో బడుగు బలహీన వర్గాల వారు అభివృద్ధికి అభివృద్ధికి నోచుకోలేక పోతున్నారని , వీరు చదువు , ఆరోగ్యాలపై ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. నేడు యుక్త వయసు నుండి ప్రౌఢ వయసు వరకు ఒక వైరస్ కారణంగా గర్భాశయ క్యాన్సర్ వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీని నివారణకు మహిళలు టీకాలు వేసుకోవాలని కోరారు. మహిళలు లేని సమాజం ఉండదని , మహిళల వల్లనే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. కనుక మహిళలు ధైర్యంతో ముందు అడుగులు వేయాలని తద్వారా సమాజంలో వారికి సమానత్వం , సాధికారత సిద్ధిస్తుంది అన్నారు. వీర నారీ మనుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి అధ్యక్షత వహించి , మాట్లాడుతూ మహిళల సమగ్ర అభివృద్ధికి పాటుపడిన సావిత్రిబాయి పూలే రమాబాయి , పెల్లి లలిత వంటి వీరనారీమణుల వారి స్ఫూర్తితో వారి ఆశ య సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తొలుత వీరానారీమణుల చిత్రపటాలకు పూల మాలలు వేసి , నివాళులు అర్పించారు. అనంతరం లంబాడీ హక్కుల పోరాట స మితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు త్రివేణి ప్ర బానోతు బద్రు నాయక్ ను మహిళలు ఘనంగా సన్మానించారు. సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు బాణోతు త్రివేణి ప్రసంగించ గా కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు జ్యోతి , కార్యదర్శి స్పందన , సహాయ కార్యదర్శి విజయ , అధికార ప్రతినిధి ఝాన్సీ , జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి , సలహాదారులు లక్ష్మి , గాయకుడు ,రచయిత ఫక్రుద్దీన్ , గాయకుడు పెద్దపాక విజయ్ , ఝాన్సీ , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల నాయకులు జి. రవీందర్ , బానోతు వీరన్న , పెద్దపాక నాగభూషణం , నాగరాజు, రమేష్ , గౌరవ సలహాదారులు శ్రీదేవి , పి. రవి , భవాని , శ్రీదేవి , సరోజిని ,రమ్య , కృష్ణవేణి తదితరులు పాల్గొన గా ముఖ్య అతిథులు డా. స్వర్ణ కుమారి , తార దేవి తో పాటు ఇతర మహిళలను కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి , మహిళ దినోత్సవ శుభాకాంక్షలు ప్రకటించారు.

# మహిళలపై జరుగుతున్న దాడులకు, పరువు హత్యలకు, అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

## –పి ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు జి లలిత పిలుపు.




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
అంతర్జాతీయ మహిళా పోరాట దినం ఆవిర్భవించి, నేటికీ 114 సంవత్సరాల అయిందని, నాటి నుండి నేటి వరకు మహిళలపై జరుగుతున్న అణచివేత,వివక్షకు, అసమానత్వానికి వ్యతిరేకంగా తమ హక్కుల కోసం పోరాడుతూనే ఉన్నారని, అయినప్పటికీ నేటి సమాజంలో మహిళలపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయనీ, కానీ,తగ్గలేదని, హత్యలు, అత్యాచారాలు నిత్య కృత్యమయ్యాయని, కనుక మహిళపై జరుగుతున్న దాడులకు,పరువు హత్యలకు అత్యాచార్లకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు ) జిల్లా అధ్యక్షురాలు గోకినేపల్లి లలిత పిలుపునిచ్చారు. ప్రగతిశీల మహిళా సంఘం సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా పోరాట దినం మార్చి 8 సందర్భంగా సభను డివిజన్ అధ్యక్షురాలు గంట వెంకట నరసమ్మ అధ్యక్షతన నిర్వహించి అనంతరం ప్రదర్శన చేయటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఐదు సంవత్సరాల పసిపాపల నుండి పండు ముసలి వరకు ఎవరికీ రక్షణ లేదని మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలు నామమాత్రంగా ఉన్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ ఆర్జి కార్ హాస్పిటల్ లో జూనియర్ డాక్టర్ అభయ హత్య, అత్యాచారం ఘటనపై దేశవ్యాప్తంగా నిరసన నిరసన జ్వాలలు పెల్లుబికాయని,దోషులను శిక్షించాలని నిరవధికంగా ఆందోళన చేశారని,ఫలితంగా, దోషుల్లో ఒక్కరిని మాత్రమే బాధ్యులు చేసి, పోలీసులు ప్రభుత్వం చేతులు దులుపుకోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్ కిస్ భాను ఘటనకు బాధ్యులైన దోషాలను బిజెపి వారు సత్కరించి న వీరి నైజం మతతత్వ భావజాలానికి నిదర్శనమని ఆమె విమర్శించారు. దేశంలో రాష్ట్రంలో పరువర్తులు జరుగుతున్నాయని ఇటీవల ప్రేమ వివాహం చేసుకున్న మహిళా కానిస్టేబుల్ను తమ్ముడే హత్య చేయటం దారుణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నావ్, ఖతార్, బిల్ కిస్ బానో, మణిపూర్ నిందితులను మతమ రంగు పులిమి మద్దతు ఇవ్వటమే నిలువెత్తు నిదర్శనం అని, దేశాన్ని రాష్ట్రాన్ని పాలించే 151 మంది ఎమ్మెల్యేలు ఎంపీలపై మహిళలను వేధింపులకు గురి చేసిన స్వతంత్ర భారతం మనదని ఆమె ఏద్దేవా చేశారు. నేరగాళ్లకు కఠిన శిక్షలు తప్పవని ప్రధాని మోడీ హెచ్చరించారని, కానీ సమాజంలో కుల రక్తసిని మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న ప్రజల్లో అసమాన తలను అనైక్యతను సృష్టించడమే గాక మహిళలపై మరింత అణిచివేతకు హింసలకు పోరుగలిపే మనువాద భావజాలాన్ని మహిళపై జరుగుతున్న దాడులకు ఈ పరువాతేలకు వ్యతిరేకంగా మహిళా లోకం నడుంబించాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలపై నేరం పాపమని, కఠిన శిక్షలు తప్పవన్న మాటలను చిత్తశుద్ధితో నిలబెట్టుకోవాలని డిమాండ్ చేద్దాం. ఆడదంటే అబలకాదు సభలని సవాలు చేస్తూ మార్చి 8 స్ఫూర్తితో ముందుకు సాగుదాంఅని ఆమె పిలుపు నిచతదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి జే పరిమళ, సరోజినీ, అలివేలు ,కృష్ణవేణి, దుర్గ, జలాల్ బీ, భద్రమ్మ, విజయ, చెల్లమ్మ, బుల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే ఘనంగా నిర్వహించిన

## – ఖమ్మం జిల్లా జెఎస్ఎస్ డైరెక్టర్. వై.రాధాకృష్ణ




**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**
.ఖమ్మం మార్చి 07 ఖమ్మం పట్టణంలోని పాండురంగాపురం, బల్లేపల్లి శ్రీరామ్ నగర్ పెద్ద తండా నందు జెఎస్ఎస్ సెంటర్ లో ఇంటర్నేషనల్ ఉమేన్స్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సెంటర్స్ లో కేక్ కటింగ్ చేసి లబ్ధిదారులకు ఉమేన్స్ డే శుభాకాంక్షలు జెఎస్ఎస్ డైరెక్టర్ వై రాధాకృష్ణ తెలిపారు. మరియుశిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ అందించారు అంతేకాకుండా మంచి ప్రతిభను కనపర్చిన టీచర్స్ కు శాలువాతో సత్కరించారు మరియు ఉమేన్స్ డే యొక్క విశిష్టత ను వివరించారు. మహిళా ఒక శక్తి అనుకొంటే ఏ దైన సాధించగలదు, భారత ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ అనేక పథకాలను ప్రవేశపెట్టారు. మహిళలు అన్నిరంగాలలో రానించాలన్నారు.స్కిల్ నైపుణ్యలపై దృష్టి సారించి ఒక పారిశ్రామిక వేత్తగా ఎ దగాలి అన్నారు.ఈ కార్యక్రమానికి జెఎస్ఎస్ డైరెక్టర్ వై.రాధాకృష్ణ,రిసోర్స్ పర్సన్స్ జాస్మిన్,శాంతి, పింకీ, అరీఫా,చాందిని లబ్ధిదారులు పాల్గొన్నారు.


# ప్రజాపంపిణి వ్యవస్ధ నిర్వీర్యం

## –ఉచిత బస్ మహిళలకు కించ పర్చేలా మారింది – ఐద్వా




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి మార్చి7) పేదలకు నిత్యావసర వస్తువులు అందించే ప్రజాపంపిణి వ్యవస్థకు నిధులు తగ్గించి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ విమర్శించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకోని కారేపల్లి మండలం గాంధీనగర్‌లో ఈసం లక్ష్మి అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈసదస్సులో ఐద్వా నేత మెరుగు రమణ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య చీలికలు తేవటానికి మను ధర్మాన్ని ముందుకు తీసుకవస్తుందన్నారు. కుల, లింగ వివక్ష అంతర్భాగమైన మనుధర్మంతో తన పబ్బం గడుపుకోవాలని చూస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్ పథకం ఆహ్వానించదగినద్కెనా బస్ సంఖ్య పెంచకుండా మహిళలను కించపరిచేలా ఉచిత బస్ ఉందన్నారు. ప్రతి గ్రామానికి బస్‌లను నడపాలని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీలను అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఉచిత బస్, ఉచిత కరెంట్ లను మాత్రమే అమలు చేస్తుందన్నారు. ఫాషన్ పెరేడ్ లకు మహిళ దినోత్సవం వేడుక కాకుడదని, మహిళ హక్కుల కోసం గళం విప్పేదిగా ఉండాలన్నారు. సదస్సుకుమందు గాంధీనగర్ మహిళలు ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు కే.నీలిమ, బీ.అచ్చమ్మ, కే.సుజాత, జీ.జగ్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వధువరులను ఆశీర్వదించిన ఇల్లందు ఎమ్మెల్యే



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి మార్చి7 ) మండలంలోని మాణిక్యారం మాజీ ఎంపీటీసీ శివరాత్రి పార్వతి అచ్చయ్య దంపతులు కుమారుడు నవీన్‌జ్యోతి రిస్పెషన్ వేడుక కారేపల్లి క్రాస్ రోడ్‌లో నిర్వహించారు. ఈ వేడుకకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై వధువరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ముత్యాల సత్యనారాయణ, పగడాల మంజుల, తోటకూరి పిచ్చయ్య, నర్సింగ్ శ్రీనివాసరావు, ముత్యాల వెంకటప్పారావు, హన్మకొండ రమేష్, దారావత్ మంగీలాల్, అడ్డగోడ ఐలయ్య, అజ్మీర వీరన్న, బానోత్ రూప్లా, బత్తుల శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, కడియాల సుధాకర్, దమ్మాలపాటి ప్రభాకర్, కడియాల రాజు, చాగంటి వెంకటేశ్వర్లు, భూక్యా సైదా, పాకాలపాటి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగిన మహిళల ఆటల పోటీలు



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఇల్లందు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, మాజీ ఎంపీపీ వైస్ చైర్మన్ మండల రాము, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మడుగు సాంబమూర్తి, చిల్లా శ్రీనివాస్, బొల్లసూర్యం ఆధ్వర్యంలో రెండో రోజు మహిళల ఆటల పోటీలు హోరాహోరీగా కొనసాగాయి. ఉదయం జరిగిన కబడ్డీ ఆటలోఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎదలపల్లి అనసూయ ఇల్లందు టౌన్ జట్టు కెప్టెన్ గా, ఇల్లందు మాజీ ఎంపీపీ చైర్మన్ మోకాళ్ళ వెంకటమ్మ జట్టు కెప్టెన్ గా కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. ఎదలపల్లి అనసూయ టౌన్ జట్టు రన్నరపుగా నిలిచింది. సాయంత్రం నిర్వహించిన కోకో ఆటల పోటీల్లో ఎద్దులపల్లి అనసూయ టౌన్ జట్టు కెప్టెన్ గా, మోకాలు వెంకటమ్మ మండలం జట్టు కెప్టెన్ గా కోకో ఆటలు ప్రారంభమయ్యాయి. టౌన్ కెప్టెన్ గా ఎదులపల్లి అనసూయ కోకో జట్టు రన్ రప్ గ నిలిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి గోచికొండ శ్రీదేవి, ఎంపీటీసీ పూనెం సురేందర్, చిత్రా రామకృష్ణ, పడుదల నవీన్, అఫ్రిద్, యూసుఫ్ అలీ, చెరుకుమళ్ల శంకర్, బాబురావు, టైలర్ ఈరు, కోకో పీఈటీగా గాలిపల్లి స్వరూప, పాయం లలిత, చిల్లా విజయభారతి పెద్ద బోయిన శ్వేత ఏపీ ఆర్ స్కూల్ పిడి పి. రేణుక తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ జడ్జి భవాని ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ జడ్పీటీసీ పైడి.. దారాయుగంధర్



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** దమ్మపేట జ్యుడీషియల్ కోర్టుకు జడ్జిగా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన భవానీ ని మాజీ జెడ్పిటిసి, జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు పైడి వెంకటేశ్వరరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు దారా యుగంధర్ లు కోర్టులో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కోర్టు ఏర్పాటుకు కృషిచేసిన మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావును, దారా యుగంధర్లను నూతన జడ్జి భవాని అభినందించారు.

## కొత్త ట్రెండ్ సృష్టించబోతున్న 'వెరోనిక...'

### కొత్తగూడెం ప్రజలకు అందుబాటులో ఆధునాతన వేడుకల వేదిక

### వెరోనిక... వేదికను ప్రారంభించిన డీఎస్పీ రెహమాన్





**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** మహానగరాల్లో ఉండే కొత్త ట్రెండ్.. ఇప్పుడు కొత్తగూడెంకు వచ్చేసింది... అధునాతన పద్ధతిలో వేడుకలు నిర్వహించుకునే వారికి... ఓ కొత్త అనుభూతిని కలిగించేందుకు తమ వేడుకను మదిలో ఎప్పటికీ గుర్తుండిపోయే విధంగా ఒక కొత్త వేదిక కొత్తగూడెం వాసులను పలకరించింది. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ లోని మధువన్ హోటల్ ఎదురుగా, శ్రీరామా మెస్ లైన్ లో నూతనంగా వెరోనిక సెలబ్రేషన్ థియేటర్ ను ఏర్పాటు చేశారు. శుక్రవారం కొత్తగూడెం డీఎస్సీ అబ్దుల్ రెహమాన్ చేతులమీదుగా ఈ సెలబ్రేషన్ థియేటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు, పెళ్లిరోజు వేడుకలు, ఏదైనా ప్రైవేట్ మీటింగ్లు నిర్వహించుకునే వారికి ఇదొక మంచి వేదిక అని అన్నారు. వేడుకలకు తగ్గట్టుగా అలంకరణలు చేస్తూ నిర్వాహకులు అందరి మదిని దోచుకోవాలన్నారు. పెద్ద పెద్ద పట్టణాలు, నగరాల్లో ఇలాంటి సెలబ్రేషన్ థియేటర్లు ఉండటం మనకు తెలుసునని, కానీ కొత్తగూడెంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రొఫైటర్ వీరాచారిని అభినందించారు. అందరికీ అందుబాటు ధరల్లో నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతూ అనతి కాలంలోనే అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## ఏ కష్టం వచ్చినా నేనున్నా - అంకిరెడ్డి కృష్ణారెడ్డి







### పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత

### నిరుపేదలకు ప్రభుత్వం అందించే ఎల్ఓసిని సద్వినియోగం చేసుకోండి

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలో పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు జిల్లా రైతు సమన్వయం సమితి మాజీ అధ్యక్షులు మాజీ జడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి పరామర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో పలువురు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలుసుకున్న అంకిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఇస్లావత్ హరిలాల్ తో కలిసి పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన కుక్కముడి బాయమ్మ ఇంటికి వెళ్లి వారి కుమారుడు గడ్డం ప్రసాద్ ను పరామర్శించి 50 కేజీల బియ్యం కొంత మొత్తం ఆర్థిక సాయం చేశారు. అలాగే ఇరుకు రవీందర్ కొన్ని రోజులుగా అనారోగ్యం సమస్యతో బాధపడుతున్నాడు. అతని ఇంటికి వెళ్లి అతని పరామర్శించి బియ్యంతో పాటు ఆర్థిక సాయం చేశారు. కేశనపల్లి చుక్కయ్య కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. అతని ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి బియ్యంతో పాటు ఆర్థిక సహాయం చేశారు. కుక్కముడి రాములు ఇతను కూడా అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఆయన ఇంటికి వెళ్లి ఆయన పరామర్శించారు. అనంతరం బియ్యంలో పాటు కొంత ఆర్థిక సాయం అందజేశారు. అదే కాలనీలో నివసిస్తున్న వేల్పుల చుక్కమ్మ తనకు ఇల్లు లేదని దయ తలిచి తనకు ఇల్లు కట్టించాలని వేడుకొంది. వెంటనే స్పందించిన ఆయన కొంత ఆర్థిక సహాయం చేశారు. ఇంటి నిర్మాణానికి తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే గుంపెన సొసైటీ డైరెక్టర్ బడుగు వసంతకుమారి భర్త మాల మహానాడు మండల అధ్యక్షుడు బడుగు శంకర్ ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద ఉంటున్నారు అతని ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను ముందే ఉంటానని తెలిపారు. అలాగే అనారోగ్య సమస్యతో బాధపడుతున్న వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అలాగే అత్యవసర ట్రీట్మెంట్ కోసం మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే జారి ఆదినారాయణ, తక్షణమే స్పందించి వైద్య ఖర్చులకు కావాల్సిన ముందస్తు ఎల్ఓసి అందజేయడం జరుగుతుందని. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల యువజన సంఘం అధ్యక్షుడు చిన్నంశెట్టి మహేష్, మాజీ సర్పంచ్ రుక్మిణి, బడుగు శంకర్, నున్న వెంకటేశ్వర్లు, పాలడుగు తిరుపతి, అన్వర్, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు బడుగు వెంకటేష్ (చిన్ని), బడుగు కృష్ణవేణి, మెకానిక్ చారి, కడియాల పుల్లయ్య, బుంగా శ్రీను, వేముల కోటి, దిబ్బెందుల బాబురావు, పాలడుగు తిరుపతి, చాపలమడుగు మనోహర్, చాపలమడుగు వెంకటేశ్వర్లు, నడ్డి రవికుమార్, దాసరి రామారావు, వీర్రాజు, చిన్నబ్బాయి, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## ఉన్నత స్థానాలకు చేరడమే యువత ఇచ్చే రిటర్న్ గిఫ్ట్

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

### ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్

### విజేతగా చీమలపాడు జట్టు

### ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఛత్తీస్గడ్ ఆటగాళ్లు




**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–** పోలీస్ శాఖ ప్రోత్సాహాన్ని అందుకొని యువత ఉన్నత శిఖరాలకు చేరి పోలీస్ శాఖకు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు యువతను కోరారు. చర్ల పోలీస్ స్టేషన్ లోని క్రీడా మైదానంలో గత మూడు రోజులుగా జరుగుతున్న మండల స్థాయి వాలీబాల్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఫైనల్ మ్యాచ్ ని ప్రారంభించి తానే స్వయంగా వాలీబాల్ సర్వీస్ చేసి క్రీడాకారులలో ఉత్సాహం నింపారు. ఫైనల్ మ్యాచ్ అనంతరం సిఐ రాజు వర్మ అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాలలోని యువతను ప్రోత్సహించేందుకే పోలీస్ శాఖ ఆద్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. క్రీడాకారులు గెలుపు ఓటములను క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలన్నారు. ఏ రంగంలో అయినా గెలుపు ఓటములు సహజమని అన్నారు. టోర్నమెంట్ లో మొట్టమొదటి సారి ఛత్తీస్ఘడ్ రాష్ట్రంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలకు చెందిన గ్రామాల నుండి ఆటగాళ్లు పాల్గొనడం అబినందనీయమన్నారు. మారుమూల గ్రామమైన ఛత్తీస్ఘడ్ పెద్ద ఊట్లపల్లికి చెందిన ఇద్దరు వాలీబాల్ క్రీడాకారులు జాతీయ స్దాయిలో ఆడటం అబినందనీయమన్నారు. నేర్చుకోవాలనే తపన ఉంటే జీవితంలో ఏదయినా సాదించవచ్చని వీరు నిరూపించారన్నారు. ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. యువత ప్రతిరోజూ గంటపాటు క్రీడలకు సమయం కేటాయించి క్రీడా నైపుణ్యాన్ని పెంచుకోవాలని. చర్ల మండలంలో తీవ్రవాద ప్రభావిత ప్రాంత నిధులతో రహదారులు, లైబ్రరీ, వైద్యశాల ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను నిర్వహించామని గుర్తుచేసారు. తాము పడ్డ కష్టానికి ప్రతి ఫలితంగా ఉన్నత స్దానాలకు చేరుకోవడం ద్వారా పోలీస్ శాఖకు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ క్రీడలను విజయవంతంగా నిర్వహించిన చర్ల పోలీసులను అబినందించారు. అనంతరం విజేతలుగా నిలిచిన చీమలపాడు, సుందరయ్యకాలని, పెద్ద ఊట్లపల్లి జట్లకు నగదు బహుమతి, షీల్డ్ అందచేసారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాజ్ కుమార్, ఎస్ఐ లు నర్సిరెడ్డి, కేశవ్, సిబ్బంది పాల్గొన్నారు.





సూర్య
www.suryaa.com
శనివారం 8, మార్చి 2025

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి : తాసిల్దార్ శకుంతల





**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆళ్లపల్లి మండల తాసిల్దార్ శకుంతల అన్నారు. ఆళ్లపల్లి మండల పరిధిలోని అనంతోగు గ్రామంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం టిపిటిఎఫ్ ఆళ్లపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా చైతన్య సదస్సుని టిపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ ఏజి హెచ్ ఎస్‌జి హెచ్‌ఎం. సిహెచ్. భద్రమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఇప్పటికే చాలామంది మహిళలు చాలా రంగాలలో రాణిస్తున్నారన్నారు. ప్రభుత్వాలు మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నారని, బాలికలు ఉన్నత చదువులు చదివి సమాజంలో గౌరవప్రదమైన వృత్తిలలో స్థానం సంపాదించి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొమరం శాంతారావు, మాజీ ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి, కేజీబీవీ ఎస్ఓ బి సరోజినీ, జెడ్‌పిహెచ్‌ఎస్ మర్కోడ్ జిహెచ్‌ఎం బాబులాల్, టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు, ఏటి రాష్ట్ర నాయకులు ముడిగ సమ్మయ్య, టిపిటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈసం ముత్తయ్య, బానోతు భోజ్య, ఉపాధ్యాయులు బిక్షమయ్య, నెహ్రూ, రామయ్య, మోహన్ బాబు, నాగమణి, మమత, రాణి, నీలావతి, పద్మాబాయి, ఈశ్వరి, స్వరూప, లీలావతి, సమ్మక్క, లక్ష్మి, వినోద, స్వర్ణ, సుధా, అనిత, సంధ్యారాణి, భాగ్యశ్రీ, రోజా, రమణి, తదితరులు పాల్గొన్నారు.

## రవన్న ఆశయాలను కొనసాగించాలి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పిలుపు

### ఈనెల 9వ తేదీన ఖమ్మంలో రవన్న 9వ వర్ధంతి సభ



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** విప్లవ కమ్యూనిస్టు యోధుడు సిపిఐ ఎంఎల్ వ్యవస్థాపకులు, ప్రజా పంథా మార్గ నిర్దేశకుడు రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) ఆశయాలను కొనసాగించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోతు కృష్ణ, అమర్లపుడి రాము పిలుపునిచ్చారు. కొత్తగూడెం కేంద్రంలోని మాస్ లేన్ కార్యాలయంలో రవన్న చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న రవన్న 9వ వర్ధంతి సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 1969 లో డిగ్రీ చదువు ను వదిలి రాయల సుభాష్ చంద్రబోస్ ఎస్.ఎఫ్ లో బత్తుల వెంకటేశ్వరరావు తో పనిచేస్తూ ఆ తర్వాత 1970... 72 ప్రాంతం నాటికి రహస్యం జీవితంలోకి వెళ్ళాడని,50 సంవత్సరాలు పాటు రహస్య జీవితం గడుపుతూనే 2016 మార్చి 9న బ్రెయిన్ స్ట్రోక్ గురై అమరులయ్యారని వారు అన్నారు. పార్టీలో 1980 నుంచి డీవీకే. వి.వి. రవన్న కలిసి అతివాద, మితవాద అవకాశవాద రాజకీయ పందాలకు వ్యతిరేకంగా అంతర్గత పోరాటం చేశారని, సరైన ప్రజా పంథా కోసం. విప్లవ ఉద్యమాన్ని సరైన దిశలో నడిపేందుకు అవసరమైన వ్యూహం ఎత్తుగడల కోసం కూడా అంతర్గత పోరాటం నడిచిందని, ఈ అంతర్గత పోరాటంలో రాయల సుభాష్ చంద్రబోస్ దృఢంగా నిలబడ్డాడరని వారు అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో మెజార్టీ ఉద్యమాన్ని తమ వెనుక నిలబెట్టుకోవడమే కాకుండా, రాష్ట్రంలో ప్రజాపంథాకు రాజకీయ సైద్ధాంతిక నిర్మాణ గుర్తింపును తెచ్చారని కొనియాడారు. రవన్న నిబద్ధత, నిర్మాణ దక్షత, అంకితభావం గల నమ్మిన రాజకీయ సైద్ధాంతిక విశ్వాసాలను అమలు చేసిన గొప్ప విప్లవకారుడని వారు తెలిపారు. ప్రజా పంథా రాజకీయాల మార్గదర్శకులలో ఒకడని, ఆయన మారిన సమాజ స్థితిని అర్థం చేసుకొని బోధించిన వాడని,ఆ వెలుగులోనే ఈరోజు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నడుస్తుందని ఆయన ఆశయాలు ముందుకు తీసుకుపోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు, బానోతు ధర్మ, కల్లూరు కిషోర్,పెద్ద బోయిన సతీష్ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బుడియా బాపు జాతర



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని లక్ష్మా తండాలో బుడియా బాపు జాతర అంగరంగ వైభవంగా జరిగింది. ఈ జాతర వేడుకలు తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందిన బాల బ్రహ్మచారి బుడియా బాబు జాతరలో భోగ్ బండారు పూజా కార్యక్రమంలో బానోత్ సక్రాం సాధు, రాజు సాధువుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ బోకు బండారో కార్యక్రమం అనంతరం గ్రామం నలుమూలల నుంచి భక్తులు స్వామివారికి నైవేద్యంగా పాయసం, గోధుమ రొట్టెల చూరి, నెయ్యితో సమర్పిస్తారు. రంగురంగుల జెండాలతో డోలు సన్నాయి వాయిద్యాలతో ఊరేగింపుగా గుడి దగ్గర వచ్చి జెండాలను సమర్పించారు. ఆటపాటలతో డప్పు ముత్యాలతో అంగరంగ వైభవంగా జాతర కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు విహదిరాం నాయక్, తండా గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ భారత్ ఆల్యా నాయక్, లక్పతి నాయక్, బావ సింగ్ నాయక్, శంభు నాయక్, శంకర్ నాయక్, చందూలాల్ వివిధ తండా నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రాన్స్ పోర్ట్ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ట్రాన్స్ పోర్ట్ వాహనాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం ప్రారంభించారు. రూరల్ ట్రాన్స్పోటేషన్ 2018 – 2019 స్కిమ్ కింద మండలం లోని దాసుతండ పంచాయతీ బానోత్ అశోక్ అనే వ్యక్తికి మంజూరి అయింది. భద్రాచలం ఐటీడీఏ ద్వారా మంజూరి కాగా, ఇల్లందు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచ్ ద్వారా మంజూరి ఇచ్చారు. వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య లబ్ధిదారునికి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రవీందర్ రావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# డిసిసిబి బ్యాంక్ మహిళా సిబ్బందిని సన్మానించినమండే వీర హనుమంతరావు



**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)–** ప్రపంచ మహిళ దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం డిసిసిబి బ్యాంక్ బ్రాంచి లో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు శుక్రవారం శాలువాలతో సన్మానించి , మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న మహిళలందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ప్రపంచంలో నేడు అన్ని రంగాలలో మహిళలు ముందంజలో ఉన్నారని, మగవారితో సమానంగా మహిళలు పనిచేస్తున్నారన్నారు. రాబోవు రోజులలో మహిళలు ఇంకా అన్ని రంగాలలో అన్ని విషయాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం డిసిసిబి బ్యాంక్ మేనేజర్ శాంతి రాగమయి మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి సన్మానం చేసినందుకు సొసైటీ చైర్మన్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సంఘంలో మహిళలు ఇంకా అభివృద్ధి చెందాలని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిబి బ్యాంక్ బ్యాంకు సిబ్బంది, సంఘ సెక్రటరీ పండ్ల సారయ్య, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ టేకులపల్లి మండల ప్రజా పరిషత్ అధికారికి శుక్రవారం వినతిపత్రం అందజేసినట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ సతీష్ మాట్లాడారు .రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బందికి, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో, ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా 2025 జనవరి నుండి ఫస్ట్ తారీకు వేతనాలు చెల్లిస్తామని ,ప్రకటించి రెండు నెలలుగా పెండింగ్ శాలరీలు ఇవ్వకపోవడం దారుణం అన్నారు.వెంటనే పెండింగ్ శాలరీ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు బాధవత్ వీరన్న ,మండల ప్రధాన కార్యదర్శి బోడా ప్రవీణ్, సిఐటియు మండల నాయకులు కడుదుల .వీరన్న, గ్రామపంచాయతీ సిబ్బంది శివ, బోడకా, వెంకటేష్, బాలాజీ ,నాను ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**భద్రాచలం ఐటీడీఏ,సూర్య (మేజర్ న్యూస్)–** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, ఏజెన్సీ ఏరియాలో గిరిజనులకు సేవలందిస్తున్న ఇతర ప్రభుత్వ, ప్రైవేటు, రాజకీయ, వివిధ రంగాల్లో రానిస్తున్న మహిళలకు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేసారు. లింగ సమానత్వం, సమాజంలో మహిళల పాత్ర, మహిళలకు సమాన హక్కులు వంటి అంశాలపై అవగాహన కల్పించడం కోసం ప్రతి సంవత్సరం లాగానే 2025 సంవత్సరం మార్చి 8. తేదీన "ఇన్స్ పైర్ ఇంక్లూషన్ "పేరున అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. సామాజిక, ఆర్థిక, రాజకీయాలలో పురుషులతో సమానంగా మహిళలకు కల్పించిన స్థానాన్ని బట్టి సమాజం యొక్క ప్రగతి ఆధారపడి ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారతకు, ధర్మబద్ధమైన సమానత్వానికి, ప్రగతికి, వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాయని తెలిపారు. రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన ప్రజాస్వామ్యంలోనే మహిళలు వివిధ రంగాలలో రాణించగలరు. ప్రతిభా పాటిల్, ద్రౌపతి ముర్ము లు మన దేశానికి రాష్ట్రపతులు కావడమే ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ అని తెలియజేసారు.

# మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుంది




**ఏక్షణంలో ఫోన్ చేసినా రక్షణ కల్పిస్తాం**

**జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనిన**

**ఘనంగా మహిళా దినోత్సవ సంబురాలు**

**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** మండలంలోని బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్, ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనిన పాల్గొని మాట్లాడారు. మహిళలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ఏ క్షణంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా తమకు టోల్ ఫ్రీ నెంబర్ 181 కు ఫోన్ చేస్తే అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.మహిళలు ఎందులోనూ తక్కువ కాదని అన్నిటిలో మహిళా శక్తి గొప్పదన్నారు. అనంతరం స్వర్ణలత లెనినా, నవీన్, సబితా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ప్రమీల నాగరాజులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ పొగాకు లక్ష్మి, సీడీపీఓ తార, స్కూల్ హెచ్.ఎం. జ్యోతిరాణి, టీచర్ పద్మ, అంగన్వాడీ టీచర్స్ విజయలక్ష్మి, విజయ, అంజలి, నసీంమ్ పాషా, కళ్యాణి, శ్రీదేవి లను కూడా సన్మానం చేశారు. ఐఎస్ జిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు లోగాని శ్రీనివాస్, రాష్ట్ర కో ఆర్డినేటర్ మహ్మద్ ఖాసీంలు పాల్గొన్నారు.

## వసుంధర షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో మహిళలకు గిఫ్ట్‌లు పంపిణీ




**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** పారిశ్రామిక కేంద్రమైన కొట్టుగూడం పట్టణంలో గత కొన్ని ఏళ్లుగా వస్త్రం వ్యాపార రంగంలో స్థిరపడిపోయిన వసుంధర షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలకుగిఫ్టులు ప్రధానం చేసేందుకు ఏర్పాట్లు చేసింది. వసుంధర షాపింగ్ మాల్ యజమాని తాటిపల్లి శంకర్ బాబు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని మహిళలందరికీ తమ షాపుకి ఆహ్వానం పలికింది. దీనిలో భాగంగా ఈనెల 5 నుండి 8 తేదీ వరకు తమ షాపుకు వచ్చిన మహిళలందరికీ కూపన్లు ఇవ్వడం జరిగింది. ఎంతో కోపం లను లాటరీ పద్ధతిలో తీసి ప్రధానంగా ముగ్గురు మహిళలకు పట్టు వస్త్రాలను పంపిణీ చేయడం జరుగుతుంది. మహిళా దినోత్సవం సందర్భంగా వసుంధర షాపింగ్ మాల్కో చేరుకున్న మహిళలందరికీ వారికి ఉపయోగపడే గిఫ్ట్ లను చేయనున్నట్లు ఆ షాపింగ్ మాల్ యజమాని శంకర్ బాబు తెలిపారు. ఈనెల 8 తేదీ సాయంకాలం 5:00 నుండి ఆ షాపింగ్ మాల్కొచ్చిన ప్రతి మహిళకు బొట్టు పెట్టి బహుమతులను అందజేయడం జరుగుతుంది. వసుంధర షాపింగ్ మాల్ యజమాని ఈ కార్యక్రమం చేయడాన్ని మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలో సబ్ స్టేషన్ పరిధిలోని గండుగులపల్లి, నాగుపల్లి, నాచారం సబ్ స్టేషన్ పరిధి లో గల గ్రామాలలో ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 వరకు నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ.ఏఈ రమేష్ తెలిపారు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాచారం 33కే వి ఫీడర్ లో మరమ్మతులు ఉన్నందున శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. కావున సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న రైతులు,నివాసాల వినియోగదారులు అధికారులకు సహకరించాలని కోరారు.

# కూరపాటి పెద్దిరాజు పార్థివదేహానికి నివాళులర్పించిన పలువురు







**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం పట్టణపరిధిలోని గుడివాడ రాములక్ష్మణ్ బస్తీ లో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కూరపాటి రవీందర్ తండ్రి కూరపాటి పెద్దిరాజు గత కొద్దిరోజులుగా ఖమ్మంలోని ఒక ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మరణించాడు. పెద్దిరాజు పార్థివదేహానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జేబీపీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు యెర్రా కామేష్, కనుకుంట్ల శ్రీను, తదితరులు నివాళులర్పించారు.

## గిట్టుబాటు ధరకే కోల్డ్ టెండర్లు వేయాలి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి సంస్థలో కొల్ ట్రాన్స్పోర్ట్ టెండర్లు గిట్టుబాటు ధరకే వేయాలని కోయగూడెం టిప్పర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నేలవెల్లి నరసింహారావు తెలిపారు. శుక్రవారం జరిగిన అసోసియేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కోయగూడెం ఓసి నుండి ,రుద్రంపూర్ సిహెచ్‌పికి కోల్డ్ ట్రాన్స్పోర్ట్ టెండరు షెడ్యూల్ విడుదల చేసిందని, ఈ టెండర్ ను ఒక టన్నుకి రూ 176.50 లు చెల్లించే విధంగా టెండర్లు వేయాలని, అసోసియేషన్ ఆధ్వర్యంలో తీర్మానం చేశామని, కాంట్రాక్టర్లు అందరికీ ఈ విషయాన్ని లిఖితపూర్వకంగా తెలియజేస్తామన్నారు. టెండర్ ను ఈ రేటుకు వేసి అసోసియేషన్ తో సహకరించాలని కోరారు. దీనిని విస్మరించి టెండర్ దక్కించుకున్న, స్వార్థంతో తక్కువ రేటుకి టెండర్ వేస్తే, బొగ్గు రవాణా ను అడ్డుకుంటామని తెలిపారు. గతంలో కోయగూడెం ఓసి నుండి ,ఇల్లందు సి హెచ్ పి కి తక్కువ రేటుకి వేసిన, టెండర్ ను మూడు నెలలపాటు అడ్డుకున్నామని తెలిపారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో ప్రభుత్వ పెద్దలు డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సమక్షంలో కాంట్రాక్టర్, లారీ ఓనర్లతో చర్చలు జరిపామని ఈ టెండర్ ని కొనసాగించమని తెలిపారన్నారు. తదుపరి టెండర్లో అసోసియేషన్ కు గిట్టుబాటు ధర చెల్లించేలా, తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాదిమంది ఆధారపడి జీవనం సాగిస్తున్న లారీల వ్యవస్థను ,నిర్వీర్యం చేయవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో వెంకట్,వీరన్న, సురేష్, నరేష్,బాలకృష్ణ, మల్లేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ జిల్లాలలో తునికాకు టెండర్లు నిర్వహించాలి



**టేకులపల్లి, సూర్య(మేజర్‌న్యూస్)–** ఉమ్మడి వరంగల్ ,ఖమ్మం ఏజెన్సీ జిల్లాలలో నేటికీ తునికాకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేయనందున, ఆదివాసి ప్రాంత ప్రజలకు జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ,ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అన్ని యూనిట్లలో టెండర్లను పూర్తి చేసి, సకాలంలో తునికాకు ప్రూనింగ్ పనులను చేపట్టే విధంగా, తగిన చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎం–ఎల్)న్యూ డెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు ,ఐఎఫ్ టియు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం టేకులపల్లి లో నర్సింగు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం తునికాకు సేకరణ విషయంలో సవతి తల్లి ప్రేమను చూపిస్తూ ,ఆదివాసి ప్రాంతాల ప్రజలకు జీవనోపాధిగా ఉన్న తునికాకు సేకరణను ,నేటి వరకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని, సాకులు చెబుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ ఇతర పేద ప్రజల జీవనోపాధిని లేకుండా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే టెండర్లను పూర్తి చేయించాలన్నారు. 50 ఆకుల కట్టకు రూ 5లు చెల్లించాలని,ఇతర పనులకు 30 శాతాన్ని అదనంగా పెంచాలని, తునికాకు సేకరణలో ప్రమాదవశాత్తు వలన మరణిస్తే రూ 25 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, పాక్షికంగా దెబ్బలు తలిగితే రూ 2లక్షలు చెల్లించాలని,పెండింగ్ బోనస్‌ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి. కల్తి వెంకటేశ్వర్లు ,ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జ ,నాయకులు గుగులోతు రామచందర్, మేకల వినోద్ ,పాయం సమ్మయ్య ,పొట్టయ్య,చింతా లాలమ్మ ,ధరావత్ వెంకన్న, బీక్యా బాలు, మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## జకాత్ పేదల హక్కు,పేదరిక నిర్మూలన జకాత్ తోనే సాధ్యం

**షేఖ్ అబ్దుల్ బాసిత్ జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు**



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)–** సమాజంలో పేదరిక నిర్మూలన కోసమే ఇస్లాం లో జకాత్ తప్పనిసరిగా చేయడం జరిగిందని జమాతే ఇస్లామి హింద్ రుద్రంపూర్, రామవరం శాఖా అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. శుక్రవారం ప్రత్యేక నమాజ్ సందర్భంగా రామవరం నాగయ్య గడ్డ "జమ్ జమ్" మసీదు లో ఆయన మాట్లాడుతూ, ఇస్లాం మౌలిక విశ్వాసాలలో జకాత్ ఒకటని, ధనికులు సంవత్సరం పాటు తమ వద్ద నిలువ ఉన్న ధనంలో రెండున్నర శాతం జకాత్ స్వచ్ఛందంగా పేదలకు పంచాలన్నది అల్లాహ్ ఆదేశం. జకాత్ సమాజంలో ధనిక –పేదల మధ్య తారతమ్యాన్ని దూరం చేస్తుంది అని కూడా అన్నారు. రంజాన్ మాసం లో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అత్యధికం దాన ధర్మాలు చేసేవారిని, తమ అనుచరులను కూడా చేయమని ప్రోత్సాహించే వారిని తెలిపారు.రంజాన్ ఉపవాసాల అసలు ఉద్దేశం కూడా ఆకలి అంటే ఏమిటో ఆచరణాత్మకంగా అనుభవించి ఆకలితో అలమటించే వారిని ఆదుకోవడానికేనని అన్నారు. "రంజాన్ సహనం వహించవలసి మాసం అని సహనానికి ప్రతిఫలం స్వర్గం, ఇది పేదసాదల పట్ల సానుభూతి వహించ వలసిన మాసం" అని ముహమ్మద్ ప్రవక్త తెలిపారని అన్నారు.పొరుగు వాడు పస్తులు ఉండగా కడుపు నిండా తిని నిదుర పోతే వారు విశ్వాసులే కాదు అన్న ప్రవక్త ముహమ్మద్ బోధనలను గుర్తుంచుకోండి దేవుడు ఇచ్చిన దాంట్లో పేదవారి కోసం ఖర్చు చేయాలని పిలుపునిచ్చారు. మరణానంతరం దైవ న్యాయస్థానంలో ప్రవేశ పెట్టే సాక్షి పొరుగు వాడేనని, వారితో మంచితనం తో వ్యవహరించడం, వారి అవసరాలు తీర్చే ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మసీదు అధ్యక్షుడు ఖాసిం సెట్, రెహాన్, యాకుబ్, జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 10వ తారీకు ఐటిఐ అప్రెంటిషిప్ మేళను సద్వినియోగం చేసుకోవాలి

### ఐఎన్‌టియుసి కేజియం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం గవర్నమెంట్ ఐటిఐలో అప్రెంటిషిప్ ల కోసం టాటా అడ్వాన్స్ సిస్టం హైదరాబాద్, మేధా సర్వో డ్రైవ్ హైదరాబాద్,ఎల్ అండ్ టి హైదరాబాద్, ఆర్‌టి సి, బిఈ ఎల్ వంటి వివిధ కంపెనీలతో రుద్రంపూర్ ప్రభుత్వ ఐటిఐ లో అప్రెంటిస్షిప్ మేళా నిర్వహించనున్నట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ తెలిపారు. ఐటిఐ ఫిట్టర్ ఎలక్ట్రిషన్, వెల్డర్, టర్నర్ ,మెషినిస్ట్, మోటార్ మెకానిక్ ,డీజిల్ మెకానిక్ అప్రెంటిషిప్ ట్రేడ్లలో ఎంపిక చేసి అప్రెంటిస్ షిప్ కి తీసుకుంటారు. ఉదయం 9 గంటలకు కొత్తగూడెం గవర్నమెంట్ ఐటిఐ వద్దకు, ఐటిఐ పాసై ఉండి అర్హత గల అభ్యర్థులు సర్టిఫికెట్స్, జిరాక్స్ సెట్, బయోడేటా ఫామ్, 6 ఫోటోలు వెంట తీసుకొని రావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సింగరేణి , పరిసర ప్రాంతాలతోపాటు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగాఉన్న ఐటిఐ పాసైన పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఐటిఐ నోడల్ ఆఫీసర్ రమేష్ తెలుపుతూ సింగరేణిలో గాని, గవర్నమెంట్‌లో గాని, ప్రవేట్ కంపెనీస్‌లో గాని అప్రెంటిషిప్ చేసిన అన్ని సమానమని తెలిపారు.ఈ సందర్భంగా ఐటిఐ నోడల్ ఆఫీసర్ రమేష్‌ని ఐఎన్‌టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కలిసి ఐటిఐ అప్రెంటిషిప్ జరగనున్న ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు.

# వ్యవసాయ రంగాని దెబ్బతీస్తున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### రుణమాఫీ నూరు శాతం అమలు చేయాలి

### రైతు ఉద్యమాలకు సంసిద్ధం కావాలి

### ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, జిల్లా అధ్యక్షుడు చంద్ర నరేంద్ర కుమార్




**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) -** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల వలన వ్యవసాయ రంగం దెబ్బతిని సంక్షోభంలో ఉందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం ఆరోపించారు. శుక్రవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో జరిగిన పాల్వంచ మండల రైతు సంఘం ప్రథమ మహాసభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలుత రైతు సంఘం జెండాను జిల్లా అధ్యక్షుడు చంద్ర నరేంద్ర కుమార్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్పొ రేట్ శక్తులు అనుకూలంగా మూడు నల్ల చట్టాలు తీసుకొచ్చి దొడ్డి దారిన అమలు చేయడా నికి ప్రయత్నం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. వ్యవసాయ రంగం దెబ్బతింటే అన్ని రంగాలు మీద నష్టాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వాలు గమనించి స్వామినాథన్ సిఫార్సులు తక్షణమే అమలు చేసి రైతాంగ వ్యవసాయ రంగాన్ని కాపాడాలని కోరారు. వ్యవసాయ రంగం బలంగా ఉంటేనే అన్ని రంగాలు బాగా ఉంటాయని తెలిపారు. పంటలు మద్దతు గ్యారెంటీ చట్టం అమలు చేస్తే తప్ప వ్యవసాయంలో రైతు నిలబడగలుగుతాడని పేర్కొన్నారు. రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా శక్తివంతమైన ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు రుణమాఫీ రైతు భరోసా ఇస్తామని రైతులకు ఇచ్చిన హామీని సంపూర్ణంగా అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సాగునీరు ప్రాజెక్ట్ ప్రాధాన్యత కల్పించి పంటలకు సాగునీరు అందించే విధంగా పాలకులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభలో బికేఎంయూ జిల్లా అధ్యక్షుడు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఇట్టి వెంకట్రావు నిమ్మల రాంబాబు, నరటి రమేష్, వేములపల్లి శ్రీను, డీ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నయ్య, ప్రజాసంఘాల నాయకులు వేములపల్లి రాజశేఖర్, భూక్యా విజయ, జకరయ్య, వైఎస్ గిరి, రైతు సంఘం నాయకులు కంగర అప్పారావు, బాణోత్ రంజిత్, జరుపుల మోహన్, బాదే చెన్నయ్య,%జ%ఎడవల్లి క్రిష్ణ, భీమా నాయక్, ఆడెపు పెద్ద వెంకట్రామయ్య, ఆంగోత్ బాలాజీ, ఈసం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.అనంతరము పాల్వంచ మండలం రైతు సంఘం అధ్యక్షులుగా కంగర అప్పారావు, ప్రధాన కార్యదర్శిగా బాణోత్ రంజిత్ పాటు 10 మంది కార్యవర్గ సభ్యులను మహాసభలో ఎన్నుకన్నారు.

# పే రివిజన్‌ను వెంటనే అమలు చేయాలి"




### ఐ ఎన్ టి యూ సీ రాష్ట్ర కార్యదర్శి జలీల్

**పాల్వంచ సూర్య (మేజర్ న్యూస్)** ఎన్ఎండిసిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు పే రివిజన్ ను వెంటనే అమలు చేయాలని ఐ ఎన్ టి యూ సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ జలీల్ డిమాండ్ చేసారు.దేశ వ్యాప్తంగా ఎన్ఎండిసి ఫెడరేషన్ పిలుపులో భాగంగా శుక్రవారం పాల్వంచలోని ఎన్ఎండిసి పాల్వంచ యూనిట్ లో తొమ్మిదవ రోజు ప్లాంట్ మెయిన్ గేట్ వద్ద వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా,నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జలీల్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితమే పే రివిజన్ అమలు చేయాలని మెనేజ్ మెంట్ అప్రోవల్ చేయగా డిపార్ట్మెంట్ నిర్లక్ష్యం కారణంగా పెండింగ్ పడుతూ వస్తుందని,గతంలో ఎన్ఎండిసి కి అడిషనల్ ఇంఛార్జి మాత్రమే వుండేవారని,రీసెంట్ గా అమితవ ముఖర్జీని ఫుల్ ఛార్జ్ గా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా నియమించినందున ఈ సమస్యకు పరిష్కారం సుగమమం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఐఎన్ టియుసి ఎన్ఎండిసి పాల్వంచ యూనిట్ ప్రధాన కార్యదర్శి బాలు నాయక్ మాట్లాడుతూ ఈ నెల 17 న డిల్లీలో ఫెడరేషన్ మీటింగ్ లో ఈ ప్రధాన సమస్యపై ఒక క్లారిటీ వచ్చే అవకాశం వుందని తెలియచేసారు.ఏఐటీయూసీ అధ్యక్షుడు రాజేశ్వర్ రావు మాట్లాడుతూ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు పోరాడతామన్నారు. సీఐటీయూ ఉపేస్ మాట్లాడుతూ పే రివిజన్ తో పాటు పాల్వంచ యూనిట్ ను అభివృద్ధి చేసేంత వరకు ఉద్యమం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎన్ టియూసీ పాల్వంచ పట్టణ ప్రధాన కార్యదర్శి శనగ రామచందర్ రావు, ఎన్ఎండిసి ఐఎన్ టియూసి పాల్వంచ అధ్యక్షుడు కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, లాలేంధర్, లక్ష్మణ్, మహిళా కార్మికులు రుక్యా,శీనమ్మ, ఏఐటీయూసీ నాయకులు మానిక్ చంద్, కస్తూరి తదితరులు పాల్గొన్నారు

# ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



**లక్ష్మీదేవి పల్లి, సూర్య(మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని శేషగిరి నగర్ గ్రామంలో మహిళా దినోత్సవాన్ని ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మహిళ సమాఖ్య రత్నకుమారి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా రత్న కుమారి మాట్లాడుతూ మహిళా స్వతంత్ర, స్వయం ప్రతిపత్తని గుర్తించి గౌరవించాలని సమాజాన్ని సురక్షితంగా ఉంచాలన్నారు. ముఖ్యంగా మహిళలపై పక్షపాతం, వివక్షతను నిర్మూలించాలన్నారు. మహిళల జీవన పరిస్థితుల మెరుగు కోసం ఆరోగ్య హక్కులు, మహిళలకు రక్షణ, పని గంటల తగ్గింపు కొరకు నిర్వహించిన మహిళా పోరాటాల సాధించిన ఘనతకు మహిళా దినోత్సవాలు ఉత్సవాలు నిర్వహించుకుంటున్నామన్నారు. మహిళ దినోత్సవ సందర్భంగా గ్రామ డాక్టర్ (ఎంఎల్ హెచ్పి) లతా జ్ఞానేశ్వరి, ఏఎన్ఎం మౌనిక, ఆశ వర్కర్ దేవిలను శాలువాల తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో శాంతి,గుంటి సునీత, బుజ్జమ్మ,, జయ, బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డిఆర్‌డిఏ పిడి విద్యా చందన్‌కు మహిళా దినోత్సవ ఆహ్వానం



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) -** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఐడిఓసి కార్యాలయంలో చుంచుపల్లి మండలం గౌతంపూర్ గ్రామపంచాయతీలో ప్రగతి గ్రామ సమైక్య వివోఏ పద్మ ఆధ్వర్యంలో ఈనెల 11 మంగళవారం గౌతమ్ పూర్ గ్రామపంచాయతీ సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు పాల్గొనాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఆర్డిఏ పిడి అడిషనల్ కలెక్టర్ విద్యా చందన్ కు గౌతమ్ పూర్ ప్రగతి గ్రామ సమాఖ్య సభ్యులు ఆహ్వానం అందజేసారు. సానుకూలంగా స్పందించిన అడిషనల్ కలెక్టర్ విద్యా చందన్ తప్పకుండా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు హాజరవుతానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవనిర్వాహక కమిటీ సభ్యులు సుమలత, మల్లేశ్వరి, ఉమా, లావణ్య, పాల్గొన్నారు.

# పాతరెడ్డిగూడెంలో ఇందిరమ్మ ఇళ్ళకు భూమిపూజ



### పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**అశ్వారావుపేట సూర్య,(మేజర్‌న్యూస్)-** మండల పరిధిలోని పాతరెడ్డిగూడెం పంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ చేతులమీదుగా శంకుస్థాపన చేస ప్రారంభించారు.గ్రామపంచాయతీని రాష్ట్ర ప్రభుత్వం మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికచేసి ఒకే విడతలో అర్హులైన పేదలందరికీ సొంతింటి కలను నెరవేర్చటానికి ఇందిరమ్మ గృహాలను నిర్మిస్తున్న తరుణంలో గ్రామంలో పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ ఇది ఎంతో బృహత్కర మైన కార్యక్రమం అని అర్హులైన ప్రతీ ఒక్కపేదవానికి ఈ పథకం ద్వారా లబ్దిచేకూరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, హౌసింగ్ ఎఈ సుబ్రహ్మణ్యం, పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ మండల నాయకులు, గ్రామస్తులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## - ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ దేవి ప్రభాకర్ చౌదరి

కల్లూరు మార్చి7( సూర్య న్యూస్):

సమాజంలో మగవారితో పోటీగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరి అన్నారు .మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, సమాజంలో జరుగుతున్న దాడులకు భయపడకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు.సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మనకి ఆదర్శమని, డాక్టర్ గా గృహిణిగా రాజకీయ నాయకురాలుగా రాణిస్తున్నారని నియోజకవర్గంలో ఉన్న మహిళలందరూ కూడా ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఆడది అబల కాదు సబల అని నిరూపిస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.



# స్టేషనరీ వితరణ



కల్లూరు మార్చి 7(సూర్య న్యూస్):

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బత్తులపల్లి లో ప్రధానోపా ధ్యాయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పరీక్షలకు సిద్ధమవుతున్న పదవ తరగతి బాల,బాలికలకు జిల్లా అటవీ సంరక్షణ అధికారి శీలం శ్రీనివాసరావు మాతృమూర్తి జ్ఞాపకార్థం పెన్నులు ప్యాడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పరీక్షల్లో అత్యధిక మార్కులు సంపాదించి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. లక్ష్యం లేని పని ఏదైనా విఫలమవుతుందని ప్రతి విద్యార్థి లక్ష్యం వైపే గురిపెట్టాలని చెప్పారు. శీలం శ్రీనివాసరావు మంచి పనిని పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధు, నవీన్ కుమార్, ఆలు, పార్వతి, సి ఆర్ పి రాము పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ఖమ్మం (సూర్య బ్యూరో):







గ్రాడ్యుయేషన్ డే అనేది చిన్న పిల్లలకు పాఠశాల జీవితంలో ఒక ముఖ్యమైన మైల ురాయని శ్రీ కృష్ణ ప్రసాద్ మెమో రియల్ స్కూల్ చైర్ పర్సన్ నిష్ఠాశర్మ అన్నారు. శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరి యల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గ్రాడ్యు యేషన్ డే ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన స్కూల్ చైర్ పర్సన్ మాట్లా డుతూ ...చి న్నారులు తమ ప్రాథమిక దశ విద్యను పూర్తి చేసి, తదుపరి దశకు దాటడం కోసం జరుపుకునే ఈ వేడుక రోజు చాలా జ్ఞాపకశక్తిని కలిగించే క్షణాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా చిన్నారులు జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, లక్ష్య సాధన దిశగా కృషి చేస్తారని అన్నారు .చిన్నారులకు గ్రాడ్యుయేషన్ ధృవపత్రాలు అందజేశారు. కార్యక్ర మంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

# ఖమ్మం రూరల్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

ఖమ్మం (సూర్య బ్యూరో):



ఖమ్మం రూరల్ సూర్య న్యూస్: ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని బారుగూడెంలో జరిగిన సీసీ రోడ్లు , బీటీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కామెంట్స్.గడిచిన పది సంవత్సరాల్లో సాధించుకున్న తెలంగాణలో ఆనాటి ప్రభుత్వం మాటలు చెప్పింది తప్ప చేతల్లో లేదు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయిన తల తాకట్టు పెట్టైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాం.మిగిలిన కార్యక్రమాలను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో పూర్తి చేస్తాం.అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ పేదవాళ్లను ఆదుకోవాలని ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది.రైతులకు వడ్లకు బోనస్, ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత చార్జీలు, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్ లాంటివి అమలు చేశాం.ఇంకా కొన్ని కార్యక్రమాలు అమలు చేయలేదనే మాట నిజం.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చక్కదిద్దబెట్టి ఒక రోజు లేటైన ఇచ్చిన హామీలను అన్నింటినీ నిజాయితీగా చేస్తాం.గత ప్రభుత్వం లాగా ఎన్నికలు వచ్చినప్పుడే ప్రజలకు కనపడి ఎన్నికలు లేనప్పుడు ఆనాటి ప్రభుత్వం కనిపించేది కాదు.ఇందిరమ్మ ఇళ్ళు మోడల్ గా మండలంలో ఒక గ్రామానికి ఇచ్చాము.రాబోయే కొద్ది రోజుల్లో విడతల వారీగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం.రాబోయే నాలుగు సంవత్సరాల లోపే ఆనాడు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ఎలా ఇళ్ళు కట్టిచ్చామో అర్హులైన ప్రతి పేదవారికి అందరికీ ఇళ్ళు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం.మార్చి లోపే రాష్ట్రంలో ని అన్ని నియోజకవర్గాలకు 3,500 ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం.గడిచిన పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు.ఇందిరమ్మ ప్రభుత్వం లో రేషన్ కార్డులు, పెన్షన్లు ఇస్తాం.గత ప్రభుత్వం లో ఎవరైతే అర్హులు కానీ వారు పెన్షన్ తీసుకున్నారో వారి తోక కత్తిరిస్తాం.పేదవారి కన్నీరు తుడవడం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తోంది..

## గ్రామపంచాయతీ పనివారికి గ్రీన్ చానల్‌లో వేతనాలు ఇవ్వాలి - సీఐటీయు

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి మార్చి7 )ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో గ్రీన్ చానల్ ద్వారా గ్రామ పంచాయతీ వర్కర్లకు వేతనాలు ఇవ్వాలని సీఐటీయు కారేపల్లి మండల కన్వీనర్ కే.నరేంద్ర డిమాండ్ చేశారు. జీపీ వర్కర్లకు పెండిగ్ వేతనాలు, వేసవిలో వర్కర్ల విధులలో సమయాలలో మార్పు చేయాలని కోరుతూ శుక్రవారం జీపీ వర్కర్లు సీఐటీయు ఆధ్వర్యంలో ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్బంగా కే.నరేంద్ర మాట్లాడుతూ ప్రగ మీణ ప్రాంతాలలో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న జీపీ కార్మికులకు గ్రీన్ చానల్‌లో ప్రతినెల వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చిందని దానిని వెంటనే అమలు చేయాలన్నారు. కార్మికుల వేతనాల చెల్లింపుకు నిధులు విడుదల చేసిన ప్రభుత్వం పంచాయతీల నుండి వేతనాల చెక్‌లను ట్రెజరీలలో నిలుపదల చేయటం విచారకరమన్నారు. జీపి కార్మికులు సమస్యలను వెంటనే పరిష్కరించాలని వేసవి దృష్ట్యా ఒక పూట పని ఉత్తర్వు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో జీపీ వర్కర్‌యూనియన్ నాయకులు ఎస్‌కె.హుస్సెన్, ఎస్. నాగేశ్వరరావు, పాలిక తిరపతయ్య, ఆదెర్ల గౌతమ్, హిట్లర్, శ్రీను, ఉపేందర్, వెంకటేష్, గామి తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు ఖమ్మం నగర అధ్యక్షుడిగా తలారి రాధాకృష్ణ నియామకం



ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్

మార్చి 7 ఖమ్మం నగరం మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి ఆదేశాల మేరకు రాష్ట్ర అధికార ప్రతినిధి ముదుసు ప్రతాప్ జాకబ్ ఖమ్మం నగర అధ్యక్షులు తలారి రాధాకృష్ణకి నియామక పత్రం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో తలారి రాధాకృష్ణ మాట్లాడుతూ సంఘం సమస్యలే కాకుండా ప్రజా సమస్యలపై పోరాటానికి సిద్ధం కావాలని నగర కమిటీకి ఆదేశాలు జారీ చేశారు నాకు నియామక పత్రం అందించిన ముదుసు ప్రతాప్ జాకబ్ జిల్లా అధ్యక్షుడికి, జిల్లా ప్రధాన కార్యదర్శి కి సహకరించిన అందరికీ ధన్యవాదాలు.

# ఇఫ్తార్ వేడుకలో పాల్గొన్న దయాకర్ రెడ్డి

ఖమ్మం (సూర్య బ్యూరో):





రంజాన్ మాసం సంద ర్భంగా 60వ డివిజన్ రామన్నపేటలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇబ్రహీం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ వేడు కకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మా ణం, సమాచార శాఖల మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి అక్కడ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమాన్ని ప్రారంభించారు.